ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888



పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -356 పేజీలు - 8 వెల - 03/- మంగళవారం 14 ఏప్రిల్ 2026


# హార్మూజ్ దిగ్బంధనం..!

## నౌకలను అడ్డుకుంటున్న అమెరికా బలగాలు

**ఇది చట్ట విరుద్ధం : ఇరాన్**

**ఇటువైపు వస్తే నాశనమే : ట్రంప్**

**సంయమనం అవసరమన్న చైనా**



**వాషింగ్టన్, టెహరాన్ : ఏప్రిల్ 13 (రిపబ్లిక్ న్యూస్):** పశ్చిమాసియాలో తాజా పరిణామాలు మరోసారి ప్రపంచ దేశాలను వణికిస్తున్నాయి. ఎప్పుడేం జరుగుతుందో తెలియని అనిశ్చితి నెలకొంది. అమెరికా-ఇరాన్ చర్చలు విఫలం కావడం, మరోవైపు హార్మూజ్‌ను ఎలాగైనా తమ అదుపులోకి తెచ్చుకుంటామని, అందుకోసం ఆ జలసంధిని దిగ్బంధిస్తామని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ట్రంప్ అన్నంతపనిచేశారు. చర్చల ప్రక్రియకు ముందే హార్మూజ్ జలసంధి వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్న అమెరికన్ బలగాలు ట్రంప్ ఆదేశాల మేరకు దిగ్బంధనానికి దిగాయి మిగతా 2లో...



2లో.

# భారతదేశం సరికొత్త చరిత్రను లిఖించనుంది

**21వ శతాబ్దంలోనే అతిపెద్ద నిర్ణయాల్లో ఒకదానిని భారత్ తీసుకోబోతోందన్న మోదీ**

**భారత ప్రజాస్వామ్యాన్ని మహిళలు బలోపేతం చేస్తారన్న మోదీ**

**సుదీర్ఘ కాలం తర్వాత ఈ బిల్లు వస్తోందన్న మోదీ**

## రాష్ట్రపతిని కలిసిన లోకేశ్ బృందం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13 (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు ఎపి ప్రతినిధి బృందం కృతజ్ఞతలు తెలిపింది. అమరావతి బిల్లు అమల్లోకి రావడంతో ఏపీ మంత్రి నారా లోకేశ్, కూటమి ఎంపీలు ముర్ముతో భేటీ అయ్యారు. అమరావతి బిల్లు చట్టరూపం దాల్చడంతో.. లోకేశ్ బృందం రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపింది. ఈ సందర్భంగా అమరావతి చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యాన్ని రాష్ట్రపతికి లోకేశ్ వివరించారు. అమరావతి రాజధాని ప్రజల కల అన్నారు. ఇందుకోసం రైతులు 33 వేల ఎకరాలు ఉదారంగా ఇచ్చారని అన్నారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో జరిగిన నష్టాన్ని వివరించారు.



# ఏపీలో పరిశ్రమల ఏర్పాటు మరింత సులభం

## బ్రిటీష్ కాలం నాటి చట్టాల రద్దుపై చంద్రబాబు కీలక ఆదేశాలు

**పారిశ్రామిక అనుమతుల సరళీకరణపై కేంద్ర బృందంతో సీఎం చంద్రబాబు సమావేశం**

**బ్రిటీష్ కాలం నాటి చట్టాలను తొలగించి, నిబంధనలను సులభతరం చేయాలని ఆదేశం**

**మే చివరికల్లా డి-రెగ్యులేషన్ ఫేజ్-2ను పూర్తి చేయాలని అధికారులకు లక్ష్యం**

**అఫిడవిట్ ఆధారంగా వ్యాపారం ప్రారంభించేలా సంస్కరణలకు శ్రీకారం**

**డి-రెగ్యులేషన్‌లో కేంద్రం కంటే ఏపీ మెరుగ్గా ఉందని కేంద్ర బృందం ప్రశంస**

**అమరావతి, ఏప్రిల్ 13 (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి ఊతమిచ్చేందుకు, పెట్టుబడులను ఆకర్షించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. పరిశ్రమల ఏర్పాటు ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు, నిబంధనలను సులభతరం చేసేందుకు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. బ్రిటీష్ కాలం నాటి పాత చట్టాలను తొలగించి, వ్యాపారవేత్తలకు అనుకూల వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే ఆర్డినెన్స్‌లు జారీ చేసి అయినా సరే, సంస్కరణలను వేగంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. మిగతా 2లో...



## ఓటు కోసం బయోమెట్రిక్ ...



2లో.

**కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు**

**ఐరిస్ బయోమెట్రిక్, ఫింగర్ ప్రింట్ విధానాలను ప్రవేశపెట్టాలని పిటిషన్**

**ఈ అభ్యర్థనపై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు అంగీకారం**

**ప్రస్తుత ఎన్నికలకు అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోలేమని స్పష్టీకరణ**

**రానున్న కాలంలో జరిగే ఎన్నికల కోసం పరిశీలించాల్సి ఉందన్న సుప్రీంకోర్టు**

# మోడీ కుట్ర దేశానికే ప్రమాదం

**హైబ్రీడ్ మోడల్ ప్రాతిపదికన డీలిమిటేషన్ చేపట్టాలి**

**33శాతం మహిళా రిజర్వేషను అమలు చేయాలి**

**నాడు బీజేపీ సహకరించకపోవడం వల్లే ఆ బిల్లు ఆమోదం పొందలేదు**

**2026 జనాభా లెక్కలు తేలిన తర్వాతే నియోజకవర్గాల పునర్విభజన**

**పన్నులు చెల్లించి, సలాం కొట్టేందుకు మేం వ్యతిరేకం**


**: ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్ ఏప్రిల్ 13 (రిపబ్లిక్ న్యూస్):** నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియకు సంబంధించి ప్రస్తుతమున్న ఎంపీ సీట్ల సంఖ్యను 50 శాతం పెంచి డీలిమిటేషన్ చేపట్టాలనే ప్రధాని మోడీ విధానం దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర విఘాతాన్ని కలిగిస్తుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఇది దేశానికే పెద్ద విపత్తులాంటిదని ఆయన హెచ్చరించారు. ఈ విధానంతో 542 ఉన్న సీట్లకు అదనంగా 270 సీట్లు పెరుగు తాయని తెలిపారు. వీటిని 2026 జనాభా లెక్కల ప్రకారం కాకుండా 2011 జనాభాల లెక్కల ప్రకారం 2లో...

## ఇంటర్‌లో కొణిదల ముని ప్రణవ్ రాయ్ ప్రభంజనం..

**995 మార్కులతో నారాయణ కాలేజీలో టాపర్‌గా నిలిచిన ముని ప్రణవ్ రాయ్....**



**హైదరాబాద్, ఏప్రిల్ 13 (రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల్లో కొణిదల ముని ప్రణవ్ రాయ్ సంచలన విజయాన్ని నమోదు చేశాడు. అసాధారణ ప్రతిభతో మెరిసిన ఈ విద్యార్థి మొత్తం 1000 మార్కులకు గాను 995 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో అగ్రభాగాన నిలిచి తండ్రికి తగ్గ తనయుడిగా పేరు తెచ్చుకున్నాడు. హైదరాబాద్‌లోని నారాయణ కాలేజీలో విద్యాభ్యాసం సాగించిన ప్రణవ్ రాయ్, మొదటి నుంచీ క్రమశిక్షణ, అంకితభావంతో చదువుపై దృష్టి సారించి ఈ ఘనత సాధించాడు. తన విజయానికి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాటు అధ్యాపకుల మార్గదర్శకమే ప్రధాన కారణమని ప్రణవ్ ఈ సందర్భంగా పేర్కొన్నాడు. పక్కా ప్రణాళికతో చదివితే ఏదైనా సాధించవచ్చని ఈ ఫలితాల ద్వారా నిరూపించాడు. ప్రణవ్ సాధించిన ఈ అద్భుత ఘనతపై ముఖ్యమంత్రి కార్యాలయ ఉన్నతాధికారులు, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ప్రణవ్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కొణిదల సునీల్ కుమారుడి ప్రతిభపై సామాజిక మాధ్యమాల్లోనూ ప్రశంసల వెల్లువ కురుస్తోంది.



## వివేకా హత్య కేసులో సునీత పిటిషన్

**: కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐకి హైకోర్టు ఆదేశం**

**అమరావతి, ఏప్రిల్ 13 (రిపబ్లిక్ న్యూస్):** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో తదుపరి దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ ఆయన కుమార్తె డాక్టర్ సునీతా రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం నాడు విచారణ చేపట్టింది. ఈ పిటిషన్‌పై స్పందించేందుకు రెండు వారాల సమయం కావాలని సీబీఐ కోరగా, ఈ నెల 27వ తేదీలోపు కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. మిగతా 2లో...

# హోర్మోజ్ దిగ్బంధనం ..!

**మొదటిపేజీ తరువాయి**

. . భారత కాలమానం ప్రకారం రాత్రి 7.30గంటలకు ట్రంప్ పెట్టిన గడువు ముగిసింది. ఆ వెంటనే అమెరికన్ నౌకాదళం పెద్ద సంఖ్యలో రంగంకి దిగింది. ఇరాన్ పోర్టులకు వెళ్లి. వచ్చే అన్ని నౌకలను అడ్డుకోవడం ప్రారంభించింది. ఇరాన్‌తో సంబంధంలేని ఇతర దేశాల పోర్టుల్లోకి వెళ్లి వచ్చే నౌకలను ఆపబోమని, ఇరాన్ పోర్టు వైపు వెళ్లడానికి ప్రయత్నించినా, అక్కడ నుండి రావడానికి ప్రయత్నించినా అడ్డుకుంటామని అమెరికా నౌకాదళం ప్రకటించింది. ఈ చర్యను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. ఇరాన్ బలగాలు దీనిని చట్ట విరుద్ధమైన చర్యగా, సముద్రపు దొంగతనం కిందకు వస్తుందని ప్రకటించాయి. ఇలాగే కొనసాగితే తాము తీవ్రంగా ప్రతిఘటిస్తామని ప్రకటించాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సోషల్ మీడియాలో చేసిన పోస్టులో తాము అమలు చేస్తున్న దిగ్బంధనం వైపు ఇరాన్ నౌకలు, ఫాస్ట్ అటాక్ షిప్స్ వస్తే నాశనం చేస్తామని ప్రకటించారు. ఇరాన్‌కు చెందిన 158 నౌకలను అమెరికా దళాలు ఇప్పటికే ధ్వంసం చేశాయని పేర్కొన్నారు. మరోవైపు కాల్పుల విరమణ ఇంకా అమల్లో వుందని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సోమవారం ప్రకటించారు.

**చట్టవిరుద్ధ డిమాండ్ల మానుకుంటే చర్చలకు సిద్ధం : ఇరాన్**

తాజాగా రెండో దఫా చర్చలకు తాము సిద్ధంగానే వున్నామని ఇరాన్ ప్రకటించింది. అమెరికా చట్టవిరుద్ధమైన డిమాండ్లు చేయరాదని, తాము చెప్పే షరతులను వినాలని అలా జరిగినపుడు చర్చలకు తాము సుముఖమేనని ఇరాన్ రాయబారి మహ్మద్ ఫతాలి తెలిపారు. ఇరాన్ శక్తి సామర్థ్యాలేమిటో అమెరికాకు తెలుసని ఆయన వ్యాఖ్యానించారు. హోర్మోజ్ జలసంధి ఇరాన్ ప్రాదేశిక జలాల్లో వుందని, ఆ జలాలపై తమ హక్కును కాపాడుకుంటామని అన్నారు. శాంతి చర్చలకు ఇరాన్ కట్టుబడి వుందని, అదే సమయంలో అవసరమైతే సైనిక చర్యలకు కూడా సంసిద్ధంగా వున్నామని స్పష్టం చేశారు. అమెరికా, ఇరాన్ శాంతి చర్చలు జరపాలని, హోర్మోజ్‌ను తెరిచి పశ్చిమాసియా సంక్షోభాన్ని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని చైనా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, ఆసియాన్ సహా పలు దేశాలు కోరుతున్నాయి. తాజా పరిణామాలతో మళ్ళీ చమురు ధరలు భగ్గుమన్నాయి. ట్రంప్ హెచ్చరికల నేపథ్యం లో బ్యారెల్ చమురు ధర వంద డాలర్లు దాటింది.

**సంయమనం పాటించాలి : చైనా**

అన్ని పక్షాలు సంయమనం పాటించాలని చైనా సోమవారం కోరింది. హోర్మోజ్‌ను దిగ్బంధిస్తామని ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి గువో జియాకున్ స్పందిస్తూ, తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందాలకు సంబంధిత పక్షాలన్నీ కట్టుబడి వుండాలని కోరారు. రాజకీయ, దౌత్య మార్గాల ద్వారా వివాదాలను పరిష్కరించుకోవడానికి నిబద్ధతతో వుండాలన్నారు. అవసరమైతే సంక్షోభాన్ని పరిష్కరించేందుకు చైనా సానుకూల, నిర్మాణాత్మక పాత్ర పోషించడానికి సిద్ధంగా వుందని ప్రకటించారు.

**ఇరాన్‌కు ఆయుధాలా? : నిరాధారమన్న చైనా**

ఇరాన్‌కు ఆయుధాలు సరఫరా చేస్తున్నామన్న వార్తలను నిరాధారమైనవిగా చైనా స్పష్టం చేసింది. అమెరికా నిఘా వర్గాలను ఉటంకిస్తూ పలు వార్తా సంస్థలు ఈ మేరకు కథనాలు అందించాయి. ఆ నేపథ్యంలో గువో జియాకున్ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ, మిలటరీ ఉత్పత్తుల ఎగుమతి దిశగా చైనా ఎల్లప్పుడూ అత్యంత జాగరూకతతో, బాధ్యతా యుతమైన వైఖరిని అవలంబిస్తుందని చెప్పారు. తమ ఎగుమతి నియంత్రణా చట్టాలకు అనుగుణంగా, అంతర్జాతీయ నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.

పశ్చిమాసియాలో తాజా పరిణామాలను చైనా నాయకత్వంతో చర్చించేందుకు రష్యా విదేశాంగ మంత్రి సెర్గి లావ్‌రోవ్ మంగళవారం బీజింగ్ వెళ్లనున్నారు. చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యి ఆహ్వానం మేరకే ఈ పర్యటన జరుగుతోంది.

**అంతర్జాతీయ మార్కెట్లపై ప్రభావం : రష్యా ఆందోళన**

హోర్మోజ్‌ను దిగ్బంధిస్తే అంతర్జాతీయ మార్కెట్లు దెబ్బతింటాయని రష్యా సోమవారం ఆందోళన వ్యక్తం చేసింది. ఇరాన్ ఓడరేవులను, తీర ప్రాంతలను మొత్త ంగా దిగ్బంధిస్తామని అమెరికా హెచ్చరించిన నేప థ్యంలో క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ స్పందిస్తూ, ఇలాంటి విపరీత చర్యలు అంతర్జాతీయ మార్కెట్లను ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయని అన్నారు.

**ఏ ఒక్క దేశానికీ ఆ హక్కు లేదు**

హోర్మోజ్‌ను దిగ్బంధించే చట్టబద్ధమైన హక్కు ఏ దేశానికీ లేదని ఐక్యరాజ్య సమితి సముద్ర జలాల సంస్థ అధినేత ఆరెన్సియో డొమింగ్వెజ్ ఒక పత్రికా సమావేశంలో స్పష్టం చేశారు. అంతర్జాతీయ చట్టాల ప్రకారం, అంతర్జాతీయ జలసంధుల ద్వారా ప్రయాణించే నౌకల రాకపోకలను అడ్డుకునే లేదా నిషేధించే హక్కు ఏ దేశానికీ లేదని, అవన్నీ అంతర్జాతీయ మార్గాలేనని చెప్పారు.

**ఇరాన్ నేవీ దిగ్బంధనానికి ఇజ్రాయిల్ మద్దతు**

ఇరాన్‌పై నేవీ దిగ్బంధన చర్యలు తీసుకోవాలన్న ట్రంప్ నిర్ణయాన్ని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు సమర్ధించారు. ఈ విషయంలో అమెరికాకు పూర్తిగా మద్దతిస్తామని చెప్పారు.

**దక్షిణ లెబనాన్‌లో కీలక పట్టణాన్ని చుట్టుముట్టిన బలగాలు**

దక్షిణ లెబనాన్‌లో కీలకమైన పట్టణాన్ని తమ బలగాలు చుట్టుముట్టాయని ఇజ్రాయిల్ మిలటరీ సోమవారం ప్రకటించింది. ఈ కీలక పట్టణం హిజ్బుల్లా మిలటరీ సదుపాయాల కేంద్రమని పేర్కొంది. వ్యూహాత్మకమైన బింట్ జిబెల్ పట్టణంలో భూతల సైనిక కార్యకలాపాలను ప్రారంభించామని తెలిపింది. గత వారం రోజుల్లో వంద మందికి పైగా హిజ్బుల్లా కార్యకర్తలను హతమార్చామని వెల్లడించింది. దక్షిణ లెబనాన్‌లో స్కూలు, ఆస్పత్రి, కీలక కూడలి సమీపంలో ఇజ్రాయిల్ బలగాలు మాటు వేసి వున్నాయని హిజ్బుల్లా పేర్కొంది.

# ఏపీలో పరిశ్రమల ఏర్పాటు మరింత సులభం

**మొదటిపేజీ తరువాయి**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డి-రెగ్యులేషన్ ఫేజ్-2 కార్యక్రమంపై చర్చించేందుకు కేంద్ర ఉక్కు శాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రిక్ నేతృత్వంలోని బృందం సోమవారం అమరావతిలో ముఖ్యమంత్రితో భేటీ అయింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**కేంద్ర బృందంతో సీఎం సమీక్ష.. మే నాటికి ఫేజ్-2 పూర్తి లక్ష్యం**

కేంద్ర స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం, రాష్ట్రంలో డి-రెగ్యులేషన్ ఫేజ్-2 అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో విస్తృతంగా చర్చించింది. పరిశ్రమల ఏర్పాటులో వేగాన్ని పెంచడం, అనుమతులను సులభతరం చేయడం, అనవసర నిబంధనలను తొలగించడంపై ఈ సమావేశంలో ప్రధానంగా దృష్టి సారించారు. కేంద్రం రూపొందించిన ప్రతిపాదనలను సందీప్ పౌండ్రిక్ సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న విధానాలను, భవిష్యత్ ప్రణాళికలను ఆయా శాఖల అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. డి-రెగ్యులేషన్ ఫేజ్-1లో భాగంగా 7 శాఖల్లో 23 ప్రాధాన్యత అంశాలను పూర్తి చేశామని, ఫేజ్-2లో 28 అంశాలను లక్ష్యంగా నిర్దేశించుకున్నామని అధికారులు వివరించారు. మొత్తం 47 సిఫార్సుల్లో ఇప్పటివరకు 18 అమలు కాగా, మే 31 నాటికి పూర్తి లక్ష్యాన్ని చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

**బ్రిటీష్ చట్టాల రద్దు.. అనుమతుల సరళీకరణపై కీలక ఆదేశాలు**

పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసే ప్రక్రియలో ఉన్న జాప్యాన్ని, క్లిష్టతను పూర్తిగా తొలగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బ్రిటీష్ కాలం నాటి పాత చట్టాలను రద్దు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ప్రస్తుతం 800కు పైగా ఉన్న నిబంధనలను 100 లోపునకు, లైసెన్సుల సంఖ్యను సింగిల్ డిజిట్‌కు పరిమితం చేయాలని ఆదేశించారు. అయితే, ప్రజల భద్రత, పర్యావరణ పరిరక్షణ వంటి కీలక అంశాల్లో ఎక్కడా రాజీ పడొద్దని స్పష్టం చేశారు.

అనవసర వేధింపులు తగ్గించేందుకు థర్డ్ పార్టీ తనిఖీలకు ప్రాధాన్యం ఇవ్వాలని, డబుల్ లైసెన్సింగ్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని సూచించారు.

వ్యాపార రిజిస్ట్రేషన్లకు జీవితకాల చెల్లుబాటు ఉండేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని అన్నారు. ఫైర్ సేఫ్టీ విషయంలో నేషనల్ బిల్డింగ్ కోడ్ స్థానంలో రాష్ట్రానికి అనుకూలంగా ఉండే సరళమైన నిబంధనలు అమలు చేయాలని, ఫేజ్-2 అమలు తర్వాత పరిశ్రమల ఏర్పాటుకు పట్టే సమయం కనీసం 40 శాతం తగ్గాలని నిర్దేశించారు.

**ఒకే శాఖలో అనుమతుల విలీనం.. అవసరమైతే ఆర్డినెన్సులు**

డి-రెగ్యులేషన్ ఫేజ్-2ను వేగంగా అమలు చేయడానికి అవసరమైన ఆర్డినెన్సులు తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. పరిశ్రమలు, వ్యాపారాల కోసం ప్రస్తుతం ఉన్న 82 రకాల అనుమతులను దశలవారీగా 57కు తగ్గించాలని సూచించారు. బిల్డింగ్ ప్లాన్, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ వంటి వాటికి సంబంధించిన 30 ప్రక్రియలను 18కి తగ్గించాలని చెప్పారు. ఒకే శాఖ పరిధిలోని పలు అనుమతులను విలీనం చేయడం, కొన్నింటికి అనుమతులు కాకుండా కేవలం ప్రభుత్వానికి సమాచారం ఇచ్చే విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు.

భూ వినియోగ మార్పు అవసరాన్ని తొలగించడం, నాలా చట్టాన్ని రద్దు చేయడం వంటి నిర్ణయాలకు కొనసాగింపుగా, భవిష్యత్తులో డిమాండ్ ఆధారిత జోనింగ్ విధానాన్ని అమలు చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. అన్ని అనుమతులు ఒకే నోడల్ ఏజెన్సీ ద్వారా లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**అఫిడవిట్‌తో వ్యాపారం.. డిజిటలైజేషన్‌కు పెద్దపీట**

పెట్టుబడిదారులకు మరింత భరోసా కల్పించే దిశగా, అఫిడవిట్ ఆధారంగానే వ్యాపారం ప్రారంభించే అవకాశాన్ని కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. నిర్దిష్ట కాలం పాటు తనిఖీలు తగ్గించడం వంటి సంస్కరణలతో అనుకూల వాతావరణం సృష్టించాలని అన్నారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈ రంగం నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని ఆదేశించారు. దరఖాస్తు నుంచి అనుమతి వరకు మొత్తం ప్రక్రియను డిజిటలైజ్ చేయాలని, దీనివల్ల పారదర్శకత పెరుగుతుందని వివరించారు. మీ సేవా, సింగిల్ డెస్క్ పోర్టల్, వాట్సాప్ గవర్నెన్స్ 'మన మిత్ర' వంటి వ్యవస్థల ద్వారా ప్రజలకు, వ్యాపారులకు సేవలను సులభతరం చేయాలని ఆదేశించారు. పర్యాటకం, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో కూడా అనుమతుల సరళీకరణకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు.

**ఏపీ పనితీరు అద్భుతం.. ఫేజ్-3లో ఏఐకి ప్రాధాన్యం**

డి-రెగ్యులేషన్ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చూపిస్తున్న చొరవను, పనితీరును కేంద్ర స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్ ప్రశంసించారు. కేంద్రం ప్రతిపాదించిన అంశాల కంటే ఏపీ మెరుగ్గా పనిచేస్తోందని, నిర్దేశిత గడువులోగా ఫేజ్-2ను పూర్తి చేస్తుందన్న నమ్మకం ఉందని అన్నారు. దీనిపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ, 'నేషన్ ఫస్ట్' నినాదంతో పనిచేస్తున్నామని, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" విధానానికి మారామని తెలిపారు. అటవీ చట్టాలను కూడా సరళీకరించాలని కేంద్ర బృందానికి సూచించారు. డి-రెగ్యులేషన్ ఫేజ్-3లో టెక్నాలజీ, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టూల్స్ వినియోగానికి ప్రాధాన్యం ఇవ్వాలని చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలో ఇప్పటికే డేటా లేక్, రియల్ టైం డేటా, సీఎఫ్ఎంఎస్ వంటి వ్యవస్థలను వినియోగిస్తున్నామని వారికి వివరించారు.

# భారతదేశం సరికొత్త చరిత్రను లిఖించనుంది

## : ప్రధాని నరేంద్రమోదీ

**న్యూఢిల్లీఏప్రిల్ 13 (రిపబ్లిక్ న్యూస్):**

మరో నాలుగు రోజుల్లో మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజనపై పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో దేశ రాజధానిలో ఈ అంశంపై వేడి రగులుకుంది. 21వ శతాబ్దిలో భారత్ తీసుకుంటున్న అతి పెద్ద నిర్ణయం మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ కల్పించడం అని ఇప్పటికే ప్రధాని మోదీ అభివర్ణించారు. ఈ శతాబ్ది నారీ శక్తికి అంకితమని ప్రకటించారు. సోమవారం విజ్ఞాన్ భవన్‌లో 5వేల మంది మహిళల సమక్షంలో నిర్వహించిన 'నారీ శక్తి వందన' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, సామాజిక న్యాయం ఇక నినాదంగా కాక పని సంస్కృతిలో భాగం కాబోతోందని ప్రకటించారు. 'నారీ శక్తి వందన చట్టం' గురించి ఉధృతంగా గ్రామగ్రామాల్లో సోషల్ మీడియాలో ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా మహిళలతో సదస్సులు నిర్వహించాలని బీజేపీ తన పార్టీ విభాగాలను ఆదేశించింది. వివిధ రాష్ట్రాల నుంచి ముఖ్యమైన మహిళా నేతలందర్నీ ఢిల్లీకి పిలిపించిన బీజేపీ ఈ వారం రోజులూ ఢిల్లీలోనే ఉండి పెద్ద సంఖ్యలో కార్యక్రమాలు చేపట్టాలని వారికి నిర్దేశించింది. మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చ



జరిగే సమయంలో మహిళలు స్వయంగా పెద్ద ఎత్తున పార్లమెంటుకు వచ్చి తిలకించేందుకు బీజేపీ ఏర్పాట్లు చేసింది.

**కాంగ్రెస్‌లో తర్జనభర్జన**

అయిదు రాష్ట్రాల ఎన్నికలయ్యేంత వరకూ ఈ అంశంపై చర్చించడానికి తాము సిద్ధంగా లేమని కాంగ్రెస్ ప్రకటించినప్పటికీ మోదీ పట్టించుకోక పోవడంతో ప్రధాన ప్రతిపక్షంలో ఈ అంశంపై తర్జన భర్జనలు మొదలయ్యాయి. పార్లమెంట్‌లో అవలంబించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు ఈ నెల 15న ఇతర ప్రతిపక్షాలతో సమావేశం ఏర్పాటు చేసింది. మరోపక్క ఏప్రిల్ 16న ప్రారంభమై మూడు రోజుల పాటు జరిగే సమావేశాలకు పూర్తి సంఖ్యలో హాజరు కావాలని కాంగ్రెస్ ఎంపీలకు విప్ జారీ చేసింది. అత్యంత ముఖ్యమైన ఈ సమావేశాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తేలికగా తీసుకోరాదని ఆదేశించింది. మహిళా రిజర్వేషన్‌కూ, డీలిమిటేషన్‌కూ ముడిపెట్టడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇతర ప్రతిపక్షాలు కలిసివస్తే రాజ్యాంగ సవరణ బిల్లులను వ్యతిరేకించాలని భావిస్తోంది. లోక్‌సభ సీట్లను 543 నుంచి 816 సీట్లకు పెంచడం వల్ల దక్షిణాది రాష్ట్రాలతో పాటు చిన్న రాష్ట్రాలకు తీవ్ర నష్టం జరుగుతుందని ఇటీవల జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో తీర్మానించిన విషయం తెలిసిందే.



నారీ శక్తి వందనా అధినియమ్‌పై(మహిళా బిల్లు) అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయమన్నా చేయకుండా మోదీ ఒంటెత్తు పోకడతో వ్యవహరిస్తున్నారంటూ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ సోమవారం పత్రికలకు రాసిన వ్యాసంలో పేర్కొన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడానికి తాము వ్యతిరేకం కాదని, 2027 జనాభా లెక్కలకు ముందు డీలిమిటేషన్ ప్రక్రియను తాము వ్యతిరేకిస్తున్నామని సోనియాగాంధీ ఈ వ్యాసంలో పేర్కొన్నారు. ఏకపక్షంగా చేస్తున్న డీలిమిటేషన్ అత్యంత ప్రమాదకరమని, రాజ్యాంగం మీదే దాడి అని వ్యాఖ్యానించారు.

# మోడీ కుట్ర దేశానికే ప్రమాదం

**మొదటిపేజీ తరువాయి**

మోడీ తీసుకున్న నిర్ణయం వల్ల రాష్ట్రాల మధ్య వివక్ష, అంతరాలు పెరుగుతాయని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు, నియోజకవర్గాల పునర్విభజన అనేవి ఒకటి కాదని స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదని, వెంటనే ఆ బిల్లును ఆమోదించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు గతంలో బీజేపీ సహకరించకపోవడం వల్లే లోక్‌సభలో ఆగిపోయిందని విమర్శించారు. నియోజక వర్గాల పునర్విభజన, మహిళా బిల్లుపై కేంద్రం హడావుడిగా పార్లమెంటు ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేస్తోందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. మోడీ సర్కారు వ్యూహాత్మకంగా మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజనను రెండింటినీ ఒకటిగా చూపించి ప్రతిపక్షాలు సహకరించడ ం లేదంటూ ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రెండు అంశాలకు ఒకదాని కొకటి సంబంధం లేదని స్పష్టం చేశారు. రెండింటిని విడదీసి వేర్వేరుగా చర్చించి, వాటి అమలుపై విధివిధానాలు రూపొందించాలని కోరారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాని మోడీ ఇంతకాలం పట్టించుకోలేదని సీఎం విమర్శించారు. 2023లో మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతునిచ్చిందని గుర్తు చేశారు. సోనియా గాంధీ నాయకత్వంలో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకొచ్చారనీ, అప్పుడు రాజ్యసభలో అది ఆమోదం పొందిందని తెలిపారు. అందులోనూ బీసీ కోటా ఉండాలనేది తమ పార్టీ నిర్ణయమని చెప్పారు. పురుషులతోపాటు మహిళలకూ ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనన్నారు. అప్పటికి ప్రపంచంలోని చాలా దేశాల్లో మహిళలకు ఓటు హక్కు లేదని, పురుషులతోపాటు మహిళలకు సమాన అవకాశాలు కల్పించామని గుర్తు చేశారు. దేశ ప్రధానిగా, రాష్ట్రపతిగా, లోక్‌సభ స్పీకర్‌గా, ముఖ్యమంత్రులుగా, గవర్నర్లుగా రాజ్యాంగబద్ధమైన పదవుల్లో మహిళలకు కాంగ్రెస్ అవకాశం కల్పించిందని అన్నారు. రాజీవ్‌గాంధీ స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు తీసుకొచ్చారని గుర్తు చేశారు. 40 ఏండ్లలో బీజేపీ జాతీయ అధ్యక్ష పదవిని ఒక్క మహిళకైనా ఇచ్చారా? అని ఆ పార్టీ నేతలను ప్రశ్నించారు. కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజరు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 2026 జనాభా లెక్కల గెజిట్ ఆధారంగా మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తామంటూ బీజేపీ ప్రభుత్వం చట్టం చేసిందని సీఎం గుర్తు చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 543 లోక్‌సభ సభ్యుల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తే, 181 మంది మహిళలు ఎన్నికయ్యేందుకు అవకాశం ఉండేదన్నారు. ఆ చట్టాన్ని లోక్‌సభలో ఆమోదించినప్పుడే అమలు కాకుండా బీజేపీ అడ్డుకుందని గుర్తు చేశారు. ఆ రకంగా మహిళలకు రిజర్వేషన్లను దూరం చేసిందని విమర్శించారు. 2026 జనాభా లెక్కలు పూర్తి చేసి అమలు చేయకుండా 2011 జనాభా లెక్కల ఆధారంగా చట్టాన్ని ముందుకు తెస్తున్నారని తెలిపారు. 2026 జనాభా లెక్కల ప్రకారమనే నిబంధనను సవరించుకుంటే, 2029 లోక్‌సభతో పాటు వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ల అమలుకు అవకాశం ఉంటుందని సూచించారు. మహిళా రిజర్వేషన్లు, పునర్విభజనను కలపడంలో బీజేపీ రాజకీయ కుట్ర దాగి ఉందన్నారు. నియోజకవర్గాల పునర్వభజనను ప్రధాని మోడీ రాజకీయ పావుగా, ప్రమాదకరంగా వాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఓటు కోసం బయోమెట్రిక్ విధానం... కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు

**న్యూఢిల్లీఏప్రిల్ 13 (రిపబ్లిక్ న్యూస్):**

భారతదేశ ఓటింగ్ ప్రక్రియలో ఐరిస్ బయోమెట్రిక్, ఫింగర్ ప్రింట్ విధానాలను ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను విచారించడానికి సుప్రీంకోర్టు అంగీకరించింది. పోలింగ్ కేంద్రాల్లో బయోమెట్రిక్ అమలు చేసేలా కేంద్ర ఎన్నికల సంఘానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. ఈ అభ్యర్థనపై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు ఈరోజు అంగీకరించింది.

ఇప్పటికే కేరళ, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీలకు ఎన్నికలు పూర్తయ్యాయి. తమిళనాడులో ఏప్రిల్ 23న... పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, ఏప్రిల్ 29న రెండు విడతల్లో ఓటింగ్ జరగనుంది. ఈ క్రమంలో ప్రస్తుత ఎన్నికలకు ఈ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోలేమని స్పష్టం చేసింది.

రానున్న కాలంలో జరగబోయే అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికలకు బయోమెట్రిక్ విధానం అమలు చేయడాన్ని పరిశీలించాల్సి ఉందని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ అంశంపై స్పందించాలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.

# వివేకా హత్య కేసులో సునీత పిటిషన్

**మొదటిపేజీ తరువాయి**

వివేకా హత్య కేసులో సీబీఐ దర్యాప్తు తీరుపై సునీత అసంతృప్తి వ్యక్తం చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. దర్యాప్తు సంస్థ పలు అనుమానాస్పద, సందేహాస్పద అంశాలను విస్మరించిందని, కేసులో లోతైన విచారణ జరిపేలా సీబీఐని ఆదేశించాలని ఆమె తన పిటిషన్‌లో అభ్యర్థించారు.

సోమవారం ఈ పిటిషన్ విచారణకు రాగా, సీబీఐ తరఫు న్యాయవాది వాదనలు వినిపించేందుకు గడువు కావాలని కోరారు. ఇందుకు అంగీకరించిన ధర్మాసనం, ఈ నెల 27లోపు కౌంటర్ దాఖలు చేయాలని స్పష్టం చేస్తూ తదుపరి విచారణను అదే తేదీకి వాయిదా వేసింది.

సీబీఐ కౌంటర్ దాఖలు చేశాక, ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత తదుపరి దర్యాప్తుపై హైకోర్టు తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. దీంతో ఈ కేసులో న్యాయస్థానం ఎలాంటి ఆదేశాలు జారీ చేస్తుందనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

# ఇకపై నిధి పోర్టల్ ద్వార ఆపెన్షన్ల పంపిణీ

## ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం

**అమరావతి, ఏప్రిల్ 13 (రిపబ్లిక్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెన్షన్ల మంజూరు పక్రియలో పారదర్శకతను పెంచేందుకు, జాప్యాన్ని తగ్గించేందుకు మరో కీలక అడుగు వేసింది. ఇకపై రాష్ట్రంలోని అన్ని రకాల పెన్షన్ కేసులను నిధి పోర్టల్ ద్వారా మాత్రమే ప్రాసెస్ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఫిజికల్ అప్లికేషన్లకు స్వస్తి చెప్పి, మే 1 నుంచి ఈ కొత్త రూల్ అమలు చేయబోతోంది. ప్రస్తుతం కొనసాగుతున్న కాగితపు దరఖాస్తుల విధానానికి ప్రభుత్వం గడువు విధించింది. ఏప్రిల్ 30, 2026 వరకు అందిన ఫిజికల్ పెన్షన్ ప్రపోజల్స్‌ను మాత్రమే అధికారులు అంగీకరిస్తారు. మే 1, 2026 నుంచి ఎటువంటి పేపర్ అప్లికేషన్లను స్వీకరించబోమని ప్రభుత్వం చెప్పింది. ఆ తేదీ తర్వాత వచ్చే పెన్షన్ దరఖాస్తులన్నీ తప్పనిసరిగా నిధి పోర్టల్ ద్వారానే ఆన్‌లైన్‌లో సమర్పించాల్సి ఉంటుంది. వివిధ శాఖల్లో ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ఫిజికల్ దరఖాస్తులన్నింటినీ ఏప్రిల్ 30లోపు సంబంధిత కార్యాలయాలకు సమర్పించాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. పెన్షన్ ప్రాసెసింగ్‌లో వేగం పెంచడమే లక్ష్యంగా తెచ్చిన ఈ డిజిటల్ విధానం వల్ల పలు ప్రయోజనాలు ఉన్నాయి.౹÷ల్ ఏ స్టేజ్‌లో ఉందో అభ్యర్థులు ఆన్‌లైన్‌లోనే తెలుసుకోవచ్చు. కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, డిజిటల్ పద్ధతిలో వేగంగా ఆమోదం పొందే అవకాశం ఉంటుంది. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారులకు సేవలు అందుతాయి. ఈ కొత్త విధానంపై అన్ని ప్రభుత్వ శాఖల అధిపతులకు, జిల్లా అధికారులకు ప్రభుత్వం కీలక సూచనలు చేసింది. ఉద్యోగులు పదవీ విరమణ పొందే ముందే వారి పెన్షన్ పేపర్లను నిధి పోర్టల్‌లో అప్‌లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల వేలాది మంది రిటైర్డ్ ఉద్యోగులకు, పెన్షనర్లకు మేలు చేకూరనుంది. పెన్షన్ మంజూరులో ఎదురయ్యే సాంకేతిక ఇబ్బందులను తొలగించి, సిస్టమ్‌ను మరింత బలోపేతం చేయడమే ఈ ఉత్తర్వుల ప్రధాన ఉద్దేశం.

## ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసుఢిల్లీ హైకోర్టులో విచారణ

# దర్యాప్తు సంస్థల తీరుపై మండిపడ్డ కేజ్రీవాల్

**న్యూఢిల్లీఏప్రిల్ 13 (రిపబ్లిక్ న్యూస్):**

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు విచారణనుంచి జస్టిస్ స్వర్ణకాంత శర్మను తొలగించాలని కోరుతూ ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ హైకోర్టులో పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. సోమవారం హైకోర్టు పిటిషన్‌పై విచారణ జరిపింది. కేజ్రీవాల్ స్వయంగా తన వాదనలు వినిపించారు. విచారణ పక్రియలో పక్షపాతం ఉండవచ్చంటూ ఆందోళన వ్యక్తం చేశారు. విచారణ సందర్భంగా సాక్షుల వాంగ్మూలాలపై చేసిన వ్యాఖ్యలు తనను దోషిగా, అవినీతిపరుడిగా చిత్రీకరించేలా ఉన్నాయని కేజ్రీవాల్ కోర్టుకు తెలిపారు. దర్యాప్తు సంస్థలపై కూడా కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ వంటి దర్యాప్తు సంస్థలు మొదట సాక్షులను అరెస్టు చేసి.. ఆ తర్వాత ఇతరులను ఇరికించేలా వారి నుండి బలవంతంగా వాంగ్మూలాలను తీసుకుంటున్నాయని అన్నారు.

కాగా, ఈడీ నమోదు చేసిన రెండు వేర్వేరు కేసుల్లో కేజ్రీవాల్‌ను రౌస్ ఎవెన్యూ కోర్టు ఇటీవల నిర్దోషిగా ప్రకటించింది. దీనిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డెరెక్టరేట్ హైకోర్టులో సవాలు చేసింది. ఈడీ పిటిషన్‌పై జస్టిస్ స్వర్ణకాంత శర్మ నేతృత్వంలోని ఏకసభ్య ధర్మాసనం ఏప్రిల్ 6వ తేదీన విచారణ జరిపింది. ఈ సందర్భంగా, కేజ్రీవాల్ సహా పలువురు దాఖలు చేసిన రెక్యూసల్ పిటిషన్లపై సమాధానం ఇవ్వాలని సీబీఐకి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 13వ తేదీకి వాయిదా వేసింది.

## తోట పంటలకు ప్రభుత్వం కల్పించే రాయితీలను
# రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**:- కె.చందన (ఆత్మకూరు హార్టికల్చర్ ఆఫీసర్).**



**పాములపాడు ఏప్రిల్-13 రిపబ్లిక్ న్యూస్:-**ఆత్మకూరు హార్టికల్చర్ ఆఫీసర్ కె.చందన పాములపాడు మండలంలోని, ఎర్రగూడూరు గ్రామంలో ఉన్న అరటి పంటను సందర్శించారు. ఈ సందర్భంగా హార్టికల్చర్ అధికారిణి కే.చందన మాట్లాడుతూ అరటి ఎంతో లాభదాయకమైన పంట అని, ప్రభుత్వం టిష్యూ కల్చర్ అరటికి హెక్టారుకు 70 వేల రూపాయలు సబ్సిడీ ఇస్తోందని, రైతులందరూ ఈ అవకాశాన్ని తప్పక సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆత్మకూరు డివిజన్లోని ఎస్సీ ఎస్టీ రైతులకి కూడా ఇది ఎంతో మంచి అవకాశం అని తెలిపారు. అరటిపంట వేసే ముందర ముఖ్యంగా మట్టి పరీక్ష తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. నీటి నీటి వసతి ఉన్న రైతులు డ్రిప్ ద్వారా ఈ పంటని పండించుకోవడానికి ప్రభుత్వం రాయితీలు కల్పిస్తోందన్నారు. అరటి గెలలకు కవర్లు (బనానా స్లీవ్స్ ) తొడగడానికి హెక్టార్ కి 15000 రూపాయలు సబ్సిడీ ఇస్తోంది. అరటి లో సిగటోక మొదలగు తెగుళ్లు రాకుండా కాపాడుకుంటే ఎగుమతులు చేసి మంచి ఆదాయాన్ని పొందవచ్చు అన్నారు. బొప్పాయి, దానిమ్మ, మామిడి, జామ, అవకాడో, డ్రాగన్ ఫ్రూట్ తదితర పంటలకు కూడా ప్రభుత్వం రాయితీలు కల్పిస్తోందన్నారు. రైతులు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

## 3 లక్షల రూపాయలవ్యయంతో
# గంగమ్మ గుడికి గాలిగోపురం నిర్మాణం

**- సర్పంచ్ కృష్ణ చైతన్య.**

**ఓబులవారిపల్లి ఏప్రిల్ 13 రిపబ్లిక్ న్యూస్.**

రాజంపేట మండలం సీతారాంపురం పంచాయతీ సీత రామపురం హరిజనవాడ గ్రామంలో 3లక్షల రూపాయల వ్యయంతో గంగమ్మ గుడి దేవాలయ గాలిగోపురం నిర్మాణం నిర్మించినట్లు సీతారామపురం తెలుగుదేశం పార్టీ సర్పంచ్ రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు దరూరి కృష్ణ చైతన్య తెలియజేశారు, సీతారామపురం హరిజనవాడలో సోమవారం వేద పండితుల వేద మంత్రాలు చదువుతుంటే,మరోపక్క మంగళ, దప్పుల, పలకల వాయిద్యాలు, ఆసాదులు ఆ గంగమ్మను దీవిస్తూంటే , పోతుల రాజు ఎత్తుకొని ఎగురుతు భక్తులు భక్తిశ్రద్ధలతోభజనలు, పొంగళ్ళు, స్థానిక, ఇరుగుపొరుగు గ్రామాల భక్తులు గుడి చుట్టూ గంగమ్మ నామాలు జపిస్తూ పూజలు చేశారు, ఈ నేపథ్యంలో బ్రాహ్మణుల మంత్రాల తో గంగమ్మ గుడి గాలి గోపురం పైన కలశం చెంబును



ప్రతిష్టించడం జరిగినది గ్రామంలో చిన్న పెద్ద అందరూ ఈ కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో గంగమ్మ తల్లికి పూజలు చేశారు గుడి ఆలయ కమిటీ అన్ని కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో సర్పంచి కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది, ఈ సందర్భంగా ఆలయ కమిటీ మరియు గ్రామ పెద్దలు సర్పంచ్ కృష్ణ చైతన్యకు ధన్యవాదములు తెలుపుకున్నారు సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ గ్రామస్తులందరూ ఐక్యమత్యంతో ఒకరి పట్ల



ఒకరు అభిమానంతో ఉంటూ, గ్రామంలో జరిగే అన్ని కార్యక్రమాలను జయప్రదంగా నిర్వహించుకోవాలని అందుకోసం నా వంతు సహాయం అభిమానం ఎప్పుడూ మీ అందరికీ ఉంటుంది అని ఆయన వారికి హామీ ఇవ్వడం జరిగినది,

# పోషణ పక్షోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా**




**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 13 (రిపబ్లిక్ న్యూస్):**

పోషణ పక్షోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించి ప్రజల్లో ఆరోగ్యం, పోషణపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో పోషణ పక్షోత్సవాలకు సంబంధించిన గోడప్రచార పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లీలావతి దేవి, డిఆర్ఓ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏప్రిల్ 9 నుండి 23 వరకు పోషణ పక్షోత్సవాలను "క్యాంపెయిన్ మోడ్"లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ, డీఆర్‌డీఏ, మెప్మా, పాఠశాల విద్యాశాఖ, పంచాయతీరాజ్ తదితర శాఖలు భాగస్వాములుగా పనిచేస్తున్నాయని చెప్పారు. సమాజంలో మారుతున్న తరాలైన జనరేషన్ జెడ్ , జనరేషన్ ఆల్ఫా , క్యారెక్టర్ జనరేషన్ బీటా ,పిల్లల ఆరోగ్యం, పోషణ అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.

### జంక్ ఫుడ్ ప్రభావం

ప్రస్తుతం పిల్లలు బింగో, లేస్, కుర్కురే వంటి ప్యాకేజ్డ్ జంక్ ఫుడ్స్‌కు అలవాటు పడుతున్నారని, వీటిలో సోడియం నైట్రేట్, సోడియం బెంజోయేట్ వంటి హానికర రసాయనాలు అధికంగా ఉండటం వల్ల ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలుగుతోందని హెచ్చరించారు. వీటి వినియోగం వల్ల చిన్న వయసులోనే రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని, రోగనిరోధక శక్తి తగ్గిపోతుందని తెలిపారు.

### స్క్రీన్ టైమ్ ప్రభావం

పిల్లల మెదడు అభివృద్ధిలో గర్భధారణ నుండి రెండు సంవత్సరాల వరకు ఉండే మొదటి 1000 రోజులు అత్యంత కీలకమని, ఈ సమయంలోనే 80 శాతం మెదడు అభివృద్ధి జరుగుతుందని, మిగిలిన అభివృద్ధి ఐదేళ్ల వయస్సు వరకు కొనసాగుతుందని వివరించారు. ఈ దశలో గర్భిణీలు, పాలిచ్చే తల్లులు మరియు చిన్నపిల్లలు అధికంగా మొబైల్ ఫోన్లు ఉపయోగించడం వల్ల పిల్లల్లో మాటల ఆలస్యం, భావోద్వేగ సమస్యలు, ప్రవర్తనా మార్పులు, ఆటిజం లక్షణాలు కనిపించే అవకాశముందని తెలిపారు. కాబట్టి గర్భిణీలు, పాలిచ్చే తల్లులు మొబైల్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. అధిక స్క్రీన్ టైమ్ వల్ల కంటి సమస్యలు కూడా పెరుగుతున్నాయని అన్నారు.

### కథల ప్రాముఖ్యత

పిల్లల సమగ్ర అభివృద్ధిలో కథల పాత్ర ఎంతో ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. పెద్దలు కథలు చెప్పడం ద్వారా పిల్లల్లో నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం, భాషా పటిమ మరియు సృజనాత్మకత పెరుగుతాయని చెప్పారు. అంతకుముందు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లీలావతి దేవి మాట్లాడుతూ, పిల్లలను ఆరోగ్యంగా పెంచేందుకు జంక్ ఫుడ్‌కు బదులుగా ఇంట్లో తయారుచేసిన పౌష్టికాహారం ఇవ్వాలని సూచించారు. అలాగే మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచి, కథలు చెప్పే పాత సంప్రదాయాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన పోస్టర్ల ద్వారా ఈ అవగాహనను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు.

# పక్కా గృహాలు మంజూరైన లబ్ధిదారులు వివరాలు అందించండి: ఏ ఇ ఓబులేసు.

**ఓబులవారిపల్లి ఏప్రిల్ 13,రిపబ్లిక్ న్యూస్.**



ఓబులవారిపల్లి మండలంలోని నిరుపేదలైన ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ ఇల్లు లేని నిరుపేదలు పక్కా గృహాలు కొడుకు ప్రధానమంత్రి గ్రామీణ ఆవాజ్ యోజన పథకం కింద ఎంపికైన లబ్ధిదారులు తమ పూర్తి వివరాలను అందివ్వాలని మండల హౌసింగ్ ఏఈ ఓబులేసు అన్నారు, మండల అభివృద్ధి అధికారి ఎంవి ఎన్ రాజేందర్ ఆదేశాల మేరకు సోమవారం తమ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఓబులేసు తెలిపారు ప్రతి లబ్ధిదారుడు పక్కా గృహల కొరకు ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకున్నటువంటి దరఖాస్తు దారులు తమ భార్య భర్తల ఆధార్ కార్డులు,నాలుగు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు రేషన్ కార్డు మీ బ్యాంక్ అకౌంట్ నెంబరు, మీ యొక్క మొబైల్ నెంబర్ అన్ని వివరాలు తీసుకొని దగ్గరలోని సచివాలయంకు గాని మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలోని హౌసింగ్ ఏఈ కి గాని అందజేయవలసినదిగా వారు తెలియజేశారు, ప్రభుత్వము అందిస్తున్న ప్రధానమంత్రి గ్రామీణఆవాజ్ యోజన పథకాన్ని సద్విని యోగం చేసుకోవాలని, ఇల్లు లేని నిరుపేదలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని తమ పక్క గృహ ఇంటి కల నెరవేర్చుకోవాలన్నారు

# రంగాపురంలో అధిక రేట్లతో టిఫిన్ అమ్మకాలు

**హోటల్ యజమానులు గ్యాస్ రేట్లు పెరిగాయని కస్టమర్లను బురిడీ కొట్టిస్తున్న వైనం**

**పేద, మధ్యతరగతి ప్రజల కస్టమర్ ల జేబులకు చిల్లు - హోటల్ యజమానులు 50 నుండి 60 రూపాయల మేర వసూలు చేస్తున్న వైనం**

**బేతంచెర్ల ప్రతినిధి, ఏప్రిల్ 13,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

సంబంధిత అధికారులు ఇష్టానుసారంగా అమ్ముతున్న టిఫిన్ అమ్మకాలపై చెక్ పెట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి

ప్రముఖ పారిశ్రామిక కేంద్రమైన బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామంలోని కొన్ని హోటల్స్ యజమానులు టిఫన్ రేట్లను అమాంతంగ పెంచారని గ్రామస్తులు సోమవారం విలేకరులకు తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ. గతంలో ఇడ్లీ పూరి దోష మరియు ఇతర వాటికి 20 నుండి 30 రూపాయల మేర తీసుకునేవారని వారన్నారు. కానీ ప్రస్తుతం వాటి రేట్లు 50 నుండి 60 రూపాయల మేర వసూలు చేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు హోటల్ యజమానులను రేట్లు ఎందుకు అమాంతంగా పెంచారని అడగగా, అందుకు హోటల్ యజమానులు బదిలీస్తూ ఇరాన్, ఇజ్రాయిల్ దేశాల మధ్య యుద్ధం జరుగుతుండడంతో వంట గ్యాస్ రావడం లేదని, గ్యాస్ షాటేజ్ ఉందని దీంతో రేట్లు ఎక్కువ పెంచామన్నారు.




వంట గ్యాస్ షార్ట్ ఏజ్ ఒక పెద్ద అబద్ధమని, దాని వంకతో టిఫిన్ రేట్లను అమాంతంగా పెంచి లాభాలను పొందుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. దీంతో పేద, మధ్యతరగతి, మద్దిలేటి స్వామి కి వెళ్లే భక్తుల జేబులకు చిల్లు పడుతుందని వారు ఆగ్రహం వ్యక్తం




చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, టిఫిన్ రేట్లను పాత రేట్ల మాదిరిగానే హోటల్ యజమానులు తీసుకొనేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## జనాభా గణన-2027పై ఈనెల 15 నుండి 17 వరకు మొదటి బ్యాచ్, 21 నుండి 23 వరకు రెండవ బ్యాచ్ శిక్షణా కార్యక్రమం

**:-జి.సుభద్రమ్మ (తహసిల్దార్).**

**పాములపాడు ఏప్రిల్-13 రిపబ్లిక్ న్యూస్:-**




పాములపాడు మండలంలో జనాభా గణన-2027పై జిల్లా పరిషత్ హై స్కూల్లో, సూపర్వైజర్లకు, ఎన్యుమరేటర్లకు ఈనెల 15 నుండి 17 వరకు మొదటి బ్యాచ్, 21 నుండి 23 వరకు రెండవ బ్యాచ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తహసిల్దార్ జి.సుభద్రమ్మ తెలియజేశారు.పాములపాడు మండలానికి సంబంధించి జనాభా గణాన-2027 సర్వేకు చార్జ్ ఆఫీసర్ గా తహసిల్దార్- జి.సుభద్రమ్మ, అడిషనల్ చార్జ్ ఆఫీసర్ గా ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్, అసిస్టెంట్ ఛార్జ్ ఆఫీసర్ గా డిప్యూటీ తహసిల్దార్- డి.పఠాన్ బాబు, టెక్నికల్ అసిస్టెంట్ గా ఏ ఎస్ ఓ-తేజశ్రీ ని జిల్లా కలెక్టర్ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ జి.సుభద్రమ్మ మాట్లాడుతూ పాములపాడు మండలంలో జనాభా గణన సర్వే చేయడానికి సూపర్వైజర్లకు, ఎన్యూమరేటర్లకు మూడు రోజులపాటు స్వీయ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు. ఈ శిక్షణ పాములపాడు జడ్పీ హైస్కూల్లో ఉదయం 9:30 నుండి సాయంత్రం 5:30 గంటల వరకు ఉంటుందన్నారు. సూపర్వైజర్లుగా మండల అధికారులు & సీనియర్ పంచాయతీ సిబ్బంది-14 మందిని తీసుకున్నట్టుగా, ఎన్యూమరేటర్లుగా సచివాలయ సిబ్బందిని-74 మందిని, ఫీల్డ్ ట్రైనర్లుగా ఇద్దరు టీచర్లను తీసుకున్నట్టుగా తెలియజేశారు. మొదటి బ్యాచ్ శిక్షణకు-45 మందిని, రెండవ బ్యాచ్ శిక్షలకు- 43 మందిని తీసుకున్నట్టు తెలియజేశారు. భారతదేశ జనాభా గణాన-2027 (ఫేస్-1) లో భాగంగా క్షేత్రస్థాయిలో నాణ్యమైన డేటా సేకరణే లక్ష్యంగా ఈ సిబ్బంది పనిచేస్తారన్నారు.

# కర్నూలులో ప్రజా ఫిర్యాదుల వేదికకు 112 ఫిర్యాదులు

**విచారణ చేసి చట్టపరంగా న్యాయం చేస్తాం ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ**







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 13)**

ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. సోమవారం కర్నూల్ కొత్తపేటలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 112 ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ స్వయంగా ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అందిన ప్రతి ఫిర్యాదుపై త్వరితగతిన స్పందించి చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

వచ్చిన ఫిర్యాదుల్లో ఆర్థిక మోసాలు, బెదిరింపులు, ఉద్యోగ మోసాలు, వ్యాపార మోసాలు వంటి పలు అంశాలు ప్రధానంగా కనిపించాయి. విజయవాడకు చెందిన వ్యక్తి ద్వారా రూ.8 లక్షల మోసం, యూట్యూబ్ ఛానల్ విలేఖరి ద్వారా బెదిరింపులు, హోంగార్డు ఉద్యోగం పేరుతో రూ.5 లక్షల మోసం, వ్యాపారంలో రూ.30 లక్షల మోసం, కారు దుర్వినియోగం, బ్యాంక్ యాప్ ద్వారా డబ్బుల దోపిడీ వంటి ఫిర్యాదులు నమోదయ్యాయి.

ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులకు పంపించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం పోలీస్ శాఖ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, సిఐలు శివశంకర్, రామయ్య నాయుడు, శ్రీనివాస నాయక్ పాల్గొన్నారు.

## పొదుపు మహిళలు ఐక్యంగా ఉండి పోరాడాలి: మాజీ మంత్రి బుగ్గన

**బేతంచెర్ల ప్రతినిధి, ఏప్రిల్ 13,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**




:బేతంచెర్ల మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పొదుపు మహిళలు, గ్రూప్ సంఘాల సభ్యులు, తొలగించిన బుక్కు కీపర్లు మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి కలిసి తమ ఆవేదన వెలిబుచ్చారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వెలుగు ఏపీఎం వ్యక్తిగత కక్షలతో వేధింపులకు గురి చేస్తున్నాడని, రుణాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పొదుపు సంఘం మహిళలు మాజీ మంత్రి బుగ్గనకు వినతి పత్రం అందజేశారు. అందరూ ఐక్యంగా ఉండి పోరాడాలని మాజీమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, పొదుపు సంఘం మహిళలు పాల్గొన్నారు

# గోనెగండ్ల సమస్యలపై కాంగ్రెస్ ఆగ్రహం

## ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలి - డీసీసీ అధ్యక్షుడు క్రాంతి నాయుడు బోయ డిమాండ్





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 13)**
గోనెగండ్ల మండల కేంద్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు క్రాంతి నాయుడు బోయ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గోనెగండ్లలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముల్లా ఖాసిం వలి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా, స్థానిక సమస్యలపై మండల రెవెన్యూ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా క్రాంతి నాయుడు మాట్లాడుతూ గాజులదిన్నె ప్రాజెక్ట్ పనులలో నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. ముంపు ప్రాంతాల్లో భూసేకరణ ఆలస్యం కావడం వల్ల రైతులకు అన్యాయం జరుగుతోందన్నారు.
గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం, తాగునీరు, రవాణా, మౌలిక వసతుల కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.

**ప్రధాన డిమాండ్లు:**

గాజులదిన్నె ప్రాజెక్ట్ పూర్తి చేసి ప్రభావిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలి
ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పడకల సంఖ్య పెంచాలి
కొత్త ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం చేపట్టాలి
గంజళ్ళ రోడ్ నుంచి స్టేట్ బ్యాంక్ వరకు రోడ్డు విస్తరణ, ట్రాఫిక్ నియంత్రణ
జల జీవన్ మిషన్ పనులు పూర్తి చేసి ఉచిత కనెక్షన్లు ఇవ్వాలి
సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు ఏర్పాటు
స్మశాన వాటికలకు కాంపౌండ్ వాల్ నిర్మాణం
అంగన్వాడి కేంద్రాల పునరుద్ధరణ
ముస్లిం షాదీ ఖానా పునర్నిర్మాణం
అంబేద్కర్ విగ్రహ స్థల కేటాయింపు
ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు

# చిప్పగిరి లో నారి శక్తి వందన్ సమ్మేళనం



**చిప్పగిరి ,ఏప్రిల్, 13, (రిపబ్లిక్ న్యూస్)**



చిప్పగిరి స్థానిక ఎంపీడీవో ఆఫీస్ నందు నారీ శక్తి వందన్ సమ్మేళనం ఎంపీడీవోలు అల్లా బకాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేత మహిళలకు ఉద్దేశించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు, శాసనసభల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచే దిశగా సెప్టెంబర్ 2023లో నారి శక్తి వందన్ అధినియంను పార్లమెంట్ ఆమోదించి చరిత్ర ముందడుగు వేసిందని లోక్ సభ, రాష్ట్ర శాసనసభ్యులో మహిళలకు మూడో వంతు సీట్లు రిజర్వేషన్లు ఈ చట్టం కల్పిస్తుందని, మహిళల సశక్త భాగస్వామ్యానికి సంకల్పం, వికసిత 2047 లక్ష్యానికి మహిళ న్యాయ తత్వ అభివృద్ధిపై నిబద్ధత గురించి వివరించారని తెలిపారు, అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ ఈరమ్మ ఆధ్వర్యంలో 8వ పోషక పక్వాడ గోడ పత్రికలను విడుదల చేశారు, ఈ కార్యక్రమంలో ఎంఈఓ సావిత్రమ్మ వెలుగు ఏపిఎం శివయ్య, డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు, పంచాయతీ సెక్రటరీలు, సిసి లు శ్రీనివాసులు, లక్ష్మన్న ,అంగన్వాడి టీచర్స్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ నాగరాజు



**కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 13,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**



అమరావతి బిల్లుకు ఆమోదం తెలిపినందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కి ఎంపీ బస్తిపాటి నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో కూటమి ఎంపీలు రాష్ట్రపతి తో భేటీ అయ్యారు. ఈ కార్యక్రమంలో సహచర ఎంపీ లతో కలిసి పాల్గొన్న ఎంపీ నాగరాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఏకైక రాజధానిగా అమరావతికి శాశ్వత చట్ట బద్దత కల్పిస్తూ ప్రవేశ పెట్టిన బిల్లుకు రాష్ట్రపతి ఆమోద ముద్ర వేసినందు ఆమెకు ధన్యవాదాలు తెలియజేసారు..ఈ సందర్భంగా అమరావతికి చట్టబద్ధత కల్పించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందని రాష్ట్రపతి ముర్ముకి ఎంపీ వివరించారు

# రైతుల సమస్యల గురించి కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్యదర్శి కే జగన్నాథం

## సూరత్ -చెన్నై ఎక్స్ ప్రెస్ వే భూ నిర్వాసితుల సంఘం

**కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 13,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం రోజుఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి దంభోళంశ్రీనివాసరావు కలెక్టర్ ఆఫీస్ లో కలెక్టర్ కి రైతు సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం ఇచ్చి కలెక్టర్ కి ఈ విధంగా వివరించడం జరిగింది,సూరత్ నుండి చెన్నైకి వెళ్లే ఎక్స్ ప్రెస్ వే-150సీ కర్నూలు జిల్లాలో సుమారు 40 కిలోమీటర్ల మేరా వెళు తోందని. కర్నూలు జిల్లాలోని ఎదురూరు గ్రామం నుండి ప్రారంభమై కర్నూలు జిల్లా కేంద్రం మీదుగా పెద్దపాడు పందిపాడులక్ష్మీపురంమీదుగా వెళుతుందని. ఇందుకు కావాల్సిన భూసేకరణ జరిగిందని.భూ నిర్వాసితులకు చెల్లించాల్సిన న్యాయమైన నష్టపరిహారం సక్రమంగా చెల్లించలేదని. గ్రామాల దగ్గర వ్యవసాయదారులు, రైతులు, కూలీలు, మొదలైన వారు రోడ్డుకు కుడి నుండి



ఎడమవైపు వెళ్లాలన్నా, ఎడమ నుండి కుడికి వెళ్లాలన్నా వెళ్లడానికి సరైన మార్గాలు లేవుఅని ముఖ్యంగా కర్నూలు జిల్లాలోని పెద్దపాడు, లక్ష్మీపురం, పందిపాడు సల్కాపురం మొదలైన గ్రామాల రైతులు, కూలీలు, వెళ్లేందుకు అనుకూలంగా రోడ్డుకు అండర్ బ్రిడ్జీ నిర్మించాలని. రోడ్డుకు ఇరువైపులా సర్వీసు రోడ్లు రోడ్డు కిరువైపులా విద్యుత్ దీపాలు వేయాలని. రోడ్డుకు ఇరువైపులా ఉన్న సిమెంట్ దిమ్మెలను తొలగించాలని. ఇనాం భూములకు సంబంధించి నష్టపరిహారం చెల్లించాలని. అలాగే పందిపాడు పెద్దపాడు లక్ష్మీపురం సల్కాపురం గ్రామాలను కలిపే సుమారు నలభై అడుగుల రోడ్డు యధా విధంగా రైతులకు ఉపయోగపడే ఎద్దుల బండ్లు ట్రాక్టర్లు నడిచే విధంగా అండర్ బ్రిడ్జి నిర్మించాలని కలెక్టర్ ని కోరారు కలెక్టర్ స్పందించి పెద్దపాడు పందిపాడు లక్ష్మీపురం సల్కాపురం గ్రామ రైతులకు ఎక్స్ప్రెస్ హైవే కి సంబంధించిన సమస్యలు లేకుండా చేస్తానని చెప్పడం జరిగింది,వినతి పత్రం ఇచ్చిన వారిలో కల్లూరు రైతు సంఘం నాయకులు బి రాముడు శివ నారాయణ కురువ వెంకటేశు కురువ వెంకటస్వామి కురువ సాంబశివుడు మొదలగు వారు పాల్గొన్నారు

# డి.టి.సి పోలీస్ ట్రైనర్లకు మానవ అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమం

### సఖి వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో చట్టాలు, నివారణ చర్యలు, బాధితుల పునరావాసంపై అవగాహన



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 13)**




మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి పి. విజయ ఆదేశాల మేరకు, దీన్నేదేవరపాడు లోని డి.టి.సి కేంద్రంలో పోలీస్ ట్రైనర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సఖి వన్ స్టాప్ సెంటర్ లాయర్ డి. శిల్ప పాల్గొని, మానవ అక్రమ రవాణా నిషేధ చట్టం-1956, ప్రాస్టిట్యూషన్, బాండెడ్ లేబర్ వంటి అంశాలపై వివరణాత్మకంగా వివరించారు. అదేవిధంగా అక్రమ రవాణాకు దారితీసే కారణాలు, నివారణ చర్యలు, బాధితుల పునరావాసం, ఆచరణలో ఎదురయ్యే సవాళ్లు మరియు ఈ సమస్యను అరికట్టడంలో పోలీసుల పాత్ర గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ పి.ఎఫ్.ఓ లలితమ్మ, విమెన్ పి.ఎస్ సి.ఐ రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.


# వీబీ జీ రామ్ జీ కింద కూలీలకు 100% పనులు కల్పించాలి

## అభివృద్ధి పనులపై ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 13)**
వీబీ జీ రామ్ జీ పథకం కింద కూలీలకు 100 శాతం పనులు కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఎంపీడీఓలకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పీజీఆర్ఎస్, హౌసింగ్, జలధారజలహారతి, ఉపాధి హామీ వంటి అంశాలపై సమీక్ష చేపట్టారు.
కూలీలకు పనులు కల్పించడంలో పత్తికొండ, హాలహర్వి, మద్దికెర మండలాలు లక్ష్యాలను చేరుకుంటున్నప్పటికీ, కోసిగి మండలం వెనుకబడినందుకు కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మూడు రోజుల్లో పురోగతి లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 140 గ్రామ పంచాయతీలలో ఎన్.ఎం.ఎం.ఎస్ యాప్ ద్వారా హాజరు నమోదు లేకపోవడంపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ గ్రామ పంచాయతీ కూడా జీరో అటెండెన్స్ ఉండకూడదని స్పష్టం చేశారు.
ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని కూలీలకు పని ప్రదేశాల్లో షేడ్, తాగునీరు వంటి సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. పని సమయాన్ని ఉదయం 6 నుంచి 10 గంటల వరకు పరిమితం చేయాలని సూచించారు. ఫీల్డ్ స్థాయిలో అధికారులు హాజరు ఉన్నారో లేదో కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షించాలని చెప్పారు. తప్పుడు లేబర్ రిపోర్టింగ్ చేయకుండా, వాస్తవ హాజరు మాత్రమే నమోదు చేయాలని స్పష్టం చేశారు.



**ప్రత్యేక అధికారులకు కీలక ఆదేశాలు**
నియోజకవర్గ ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని అన్ని అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. త్వరలో ముఖ్యమంత్రి సమీక్ష ఉండనున్న నేపథ్యంలో ప్రతి నియోజకవర్గంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బడ్జెట్, తలసరి ఆదాయం, అభివృద్ధి సూచికలపై స్పష్టత ఉండాలని పేర్కొన్నారు.
జలధారజలహారతి పనులు వేగవంతం
గ్రామ పంచాయతీ స్థాయిలో నీటి వనరుల గుర్తింపు, అదనపు నీటి మళ్లింపు, చెరువుల అనుసంధానం వంటి పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ప్రతి గ్రామానికి నీటి ప్రవాహ దిశలు, చెక్‌డ్యామ్‌లు, క్యాచ్‌మెంట్ ఏరియా వివరాలతో మ్యాప్ సిద్ధం చేయాలని తెలిపారు.



**ఇళ్ల నిర్మాణాలపై దృష్టి**
హౌసింగ్‌లో పురోగతి తక్కువగా ఉన్న మండలాలపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. కౌతాళం మండలం మంచి పురోగతి సాధించగా, కోసిగి మండలం వెనుకబడి ఉందన్నారు. ఆప్షన్3 కింద నిర్మించిన 2,522 ఇళ్లలో లోపాలను గుర్తించినట్లు తెలిపారు. ఈ సంవత్సరానికి 9,430 ఇళ్ల లక్ష్యం ఉండగా, మొదటి త్రైమాసికంలో 2,350 ఇళ్లను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రూఫ్ లెవెల్‌లో ఉన్న ఇళ్లను ప్రాధాన్యంగా పూర్తి చేయాలని సూచించారు.
ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, హౌసింగ్ పీడీ చిరంజీవి, డ్వామా పీడీ నరసింహా రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ రమణారెడ్డి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలకు బియ్యం సరఫరా ఆలస్యం లేకుండా చేయాలి

## నాణ్యత, సమయపాలనపై రాజీ పడొద్దు జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ఆదేశాలు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 13)**
జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాలకు బియ్యం సరఫరా సకాలంలో, నాణ్యతతో జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.
సోమవారం కర్నూలు నగరంలోని సివిల్ సప్లై బఫర్ గోదాంను సందర్శించిన ఆయన, ప్యాకింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాలకు పంపిణీ చేస్తున్న 3 కిలోల మరియు 25 కిలోల బియ్యం ప్యాకెట్ల తయారీ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్యాకింగ్ విధానం, నాణ్యత ప్రమాణాలు, సరఫరా వ్యవస్థపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.



ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని 1886 అంగన్వాడి కేంద్రాలకు ప్రతి నెల సరఫరా అయ్యే బియ్యం ప్యాకెట్ల తయారీ, పంపిణీలో ఎలాంటి ఆలస్యం జరగకుండా సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. ప్రతి నెల 15వ తేదీ నుంచి 20వ తేదీ లోపు ప్యాకెట్ల తయారీ పూర్తి చేసి, వెంటనే పంపిణీ చేపట్టాలని ఆదేశించారు.
ప్యాకింగ్ ఏజెన్సీ ప్రతినిధులతో మాట్లాడుతూ, ప్యాకింగ్ నాణ్యత, తూకం ఖచ్చితంగా ఉండేలా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సరఫరా వ్యవస్థలో పారదర్శకత, సమర్థత పెంపొందించడంతో పాటు ఎటువంటి లోపాలు చోటు చేసుకోకుండా నిరంతర పర్యవేక్షణ అవసరమని తెలిపారు.
అంగన్వాడి కేంద్రాలకు సమయానికి సరఫరా జరిగితేనే గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు సరైన పోషకాహారం అందుతుందని పేర్కొంటూ, ఈ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డీఎం ఎన్. వెంకట రాముడు, సంబంధిత సిబ్బంది, ప్యాకింగ్ ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 13 (రిపబ్లిక్ న్యూస్)**
యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే అంశాల్లో పెండింగ్ ఉన్న అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలులో "స్వర్ణ గ్రామం - స్వర్ణ వార్డ్" పై సంబంధిత అధికారులను కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డిఎల్డిఓ శివారెడ్డి, డ్వామా పిడి సూర్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించి యునిఫైడ్ ఫ్యామిలీ సర్వేలో మిగిలిపోయిన వివరాలైన విద్యార్హతలు, మొబైల్ నెంబర్లు, నైపుణ్య శిక్షణ మరియు అనుభవం వంటి వివరాలను సేకరించి, మూడు నాలుగు రోజులలోపు గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ-కేవైసి కి సంబంధించి దాదాపు 70 వేల మంది పెన్షనర్లకు ఆధార్ మరియు మొబైల్ నంబర్ ద్వారా తంబ్ ఇంప్రెషన్ లేదా ఓటీపీ ఉపయోగించి ఈ-కేవైసి ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థుల బయోమెట్రిక్ కు సంబంధించి 5 నుంచి 15 ఏళ్ల లోపు వయసున్న వారు సుమారు 56 వేల మంది విద్యార్థులకు మ్యాన్డేటరీ బయోమెట్రిక్ అప్‌డేట్ పూర్తి చేయాలని తెలిపారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ అవసరమైన సేవలను అందించాలన్నారు. ప్రజల్లో సచివాలయ సేవలపై సానుకూల దృక్పథం 90% కంటే ఎక్కువగా ఉండాలని ప్రస్తుతం ఇది 70% మాత్రమే ఉన్నందున, తక్కువ రేటింగ్ ఉన్న సిబ్బందికి షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరుగుతుందన్నారు. జలధార పథకానికి సంబంధించిన పనులన్నింటినీ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని, ఈ ప్రక్రియను ఇరిగేషన్ శాఖ, గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది సమన్వయంతో ఈ నెల 15వ తేదీలోపు పూర్తి చేయాలని ఎంపిడిఓలను కలెక్టర్ ఆదేశించారు

# అర్జీల పరిష్కారంలో 95% లక్ష్యం సాధించాలి

**పనితీరు తక్కువగా ఉన్న 10 మంది అధికారులకు షోకాజ్ నోటీసులు జారీకి ఆదేశాలు**

**పీజీఆర్ఎస్‌లో 296, రెవెన్యూ క్లినిక్స్‌లో 164 అర్జీల స్వీకరణ**

**ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత, వేగం తప్పనిసరి**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**




**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 13 (రిపబ్లిక్ న్యూస్):** ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీని సకాలంలో, సమర్థవంతంగా పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీలలో కనీసం 95 శాతం వరకు నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులకు స్పష్టంగా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆమె స్వయంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్జీలను కేవలం ముగించడం కాకుండా, సమస్య మూలాన్ని గుర్తించి శాశ్వత పరిష్కారం చూపడం అత్యంత ముఖ్యమన్నారు. ప్రతి అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా పరిష్కారం అందించడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. 95 శాతం పరిష్కార లక్ష్యాన్ని చేరుకోవడం ద్వారా త్వరలోనే 100 శాతం లక్ష్యాన్ని సాధించేలా కృషి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

### ప్రీ-ఆడిట్ పురోగతి వివరాలు

ప్రీ-ఆడిట్ ప్రక్రియలో భాగంగా జనవరి, ఫిబ్రవరి నెలలకు సంబంధించిన మొత్తం 42,258 అర్జీలను పరిష్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. అందులో 30,798 (72.88%) అర్జీలను ప్రీ-ఆడిట్ చేయగా, వాటిలో 27,365 (88.85%) అర్జీలకు సరైన విధంగా పరిష్కారం చూపినట్లు వెల్లడించారు. అయితే 3,433 (11.15%) అర్జీలలో లోపాలు ఉన్నట్లు గుర్తించబడినట్లు పేర్కొన్నారు. ఈ లోపాలను తగ్గించి, పరిష్కారాల నాణ్యతను మరింత మెరుగుపరచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అర్జీదారుల సమస్యలను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించడంలో విశేషంగా పనిచేసిన 10 మంది అధికారులను గుర్తించి కలెక్టర్ అభినందించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, బాధ్యతాయుతంగా వ్యవహరించిన అధికారులను ఆదర్శంగా తీసుకోవాలని ఇతరులకు సూచించారు. అదే సమయంలో, అర్జీలను నిర్లక్ష్యంగా పరిష్కరించిన లేదా సరైన విధంగా స్పందించని 10 మంది అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని పీజీఆర్ఎస్ నోడల్ అధికారిని ఆదేశించారు. ప్రజా సేవలో నిర్లక్ష్యానికి తావు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.

### పీజీఆర్ఎస్ ద్వారా 296 అర్జీల స్వీకరణ

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా పీజీఆర్ఎస్ ద్వారా మొత్తం 296 అర్జీలు స్వీకరించబడ్డాయన్నారు. ఈ అర్జీలను సంబంధిత శాఖలకు పంపించి, నిర్దిష్ట గడువులో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

### పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు

1)బండి ఆత్మకూరు మండలానికి చెందిన సయ్యద్ జీనత్ బీకు సంబంధించిన భూమిపై సివిల్ కోర్టు ద్వారా తీర్పు వెలువడిన నేపథ్యంలో, రాజారెడ్డి అనే వ్యక్తి ఆ భూమిలో 69 సెంట్లు ఆక్రమించాడని ఫిర్యాదు అందింది. ఈ విషయంపై ఇరువర్గాలకు నోటీసులు జారీ చేసి, హియరింగ్ నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని బండి ఆత్మకూరు తహశీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు.

2) జూపాడుబంగ్ల మండలం బన్నూరు గ్రామానికి చెందిన రాణెమ్మ తనకు సర్వే నెం. 751-సి3లో భూమి ఉన్నప్పటికీ, ఆ భూమికి రహదారి (రాస్తా) సౌకర్యం లేకపోవడం, కాలువ సౌకర్యం కూడా లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. అలాగే పారుమంచాల గ్రామంలో ఉన్న తన భూమికి కూడా ఇలాంటి సమస్యలు ఉన్నట్లు తెలియజేశారు. ఈ అంశాలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని జూపాడుబంగ్ల తహశీల్దార్‌ను కలెక్టర్ ఆదేశించారు.

3) జూపాడుబంగ్ల మండలం పారుమంచాల గ్రామానికి చెందిన సి. సురేష్, సర్వే నెం. 826/2లో 5 సెంట్లు, 826/3లో 5 సెంట్లు, 827/1లో 3.45 సెంట్ల భూమి ఉన్నప్పటికీ, వాటిని చుక్కల భూమిగా నమోదు చేస్తున్నారని పేర్కొంటూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు. ఈ విషయంపై తగిన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.






### రెవెన్యూ క్లినిక్స్ - భూ సమస్యలకు సమగ్ర పరిష్కారం

భూ సంబంధిత సమస్యలను సమగ్రంగా, వేగంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి తక్షణ పరిష్కారం అందించే విధంగా ఈ క్లినిక్స్ పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తం 164 అర్జీలు స్వీకరించబడ్డాయని, వాటిలో...రెవెన్యూ / గ్రామ-వార్డు సచివాలయ సేవలు -5, అడంగల్ సవరణలు - 33, చుక్కల భూములు & 22-ఎ సమస్యలు - 28, అసైన్డ్ భూములు, ఆక్రమణలు -11, రెవెన్యూ కోర్టు / ఆర్ఓఆర్ అంశాలు - 30, సర్వే, రీ-సర్వే సమస్యలు - 48, దేవాదాయ, వక్ఫ్ భూములు - 9 వున్నాయని కలెక్టర్ వివరించారు.

---

# దళితుల భూమిపై రౌడీ షీటర్ల దౌర్జన్యం

**భూమి కోసం 30 ఏళ్ల దళితుల పోరాటం**

**అధికారులు అప్పనంగా ఇతరులకు భూమిని కట్టబెట్టారు**

**రెవెన్యూ అధికారులు, పోలీసులు కలిసి దళితులపై దాడి**

**సివిల్ తగాదాల్లో పోలీసుల జోక్యం తగునా**

**జిల్లా కలెక్టర్ భూహక్కుదారులకు న్యాయం చేస్తారా**


తన తండ్రి పేరుమీద ఉన్న భూములోకి వెళ్లకుండా రెవెన్యూ అధికారులు అడ్డుపడుతున్నారని రెవిన్యూ ఇన్స్పెక్టర్ తో వాగ్వాదం చేస్తున్న దళిత కుటుంబ సభ్యులు


ప్రభుత్వం ఇచ్చిన భూమిలోకి వెళ్లకుండా రెవెన్యూ అధికారులు పోలీసులతో కలిసి ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ వాపోతున్న దళిత కుటుంబ సభ్యులు


**రిపబ్లిక్ క్రైమ్, ఏప్రిల్ 13, గుమ్మగట్టు/ అనంతపురం జిల్లా**
గత 30 సంవత్సరాల క్రితం ప్రభుత్వం దళితులకు పంచిన భూమిని కొందరు కొందరు రౌడీషీటర్లు దౌర్జన్యం చేసి ఆక్రమించుకున్నారు. అంతటితో ఆగకుండా కొన్నేళ్లపాటు
వెబ్ ల్యాండ్ లో పేర్లు నమోదు చేసుకొని దళితులకు అనేక ఇబ్బందులకు గురి చేశారు. బడా బాబులతో అధికారులు కుమ్మక్కై లక్షల రూపాయలను దండుకున్నారు. అంతటితో ఆగకుండా రెవెన్యూ అధికారులు, రౌడీ షీటర్లు కలిసి దళితులపై అక్రమ కేసులు బనాయించారు. అక్రమ కేసులు కట్టి, దళితులను పోలీసులు బెదిరిస్తూ... దళితుల ఇళ్లకు కోర్టు నోటీసులంటూ... వారి ఇండ్లకు అతికిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఈ తతంగం తెలిసి రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. రౌడీ షీటర్లతో కుమ్మక్కైన అధికారులు సైతం పోలీసులను కలుపుకొని సివిల్ డిస్ట్రిబ్యూట్ లో జోక్యం చేసుకున్నారు. దీంతో ఆగకుండా పోలీసులు సైతం దళితులపై అక్రమ కేసులు బనాయిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. భూ హక్కుదారులుగా ఉన్న దళితులకు రెవెన్యూ అధికారులు రికార్డులను తారుమారు చేసి అక్రమంగా కొంతమంది వ్యక్తులకు కట్టబెట్టారు. కొంతమంది పేర్ల మీద వెబ్ ల్యాండ్ లో కొన్నేళ్లపాటు నమోదు చేసి రెవెన్యూ అధికారులు తిరిగి వాటిని తొలగించారు. వెబ్ ల్యాండ్ లో రామిరెడ్డి వీరి కొడుకులు సుధాకర్ రెడ్డి, మంజునాథ రెడ్డి పై ఫేక్ పట్టాదారు పాస్ బుక్కులను రెవెన్యూ అధికారులు మంజూరు చేసి తిరిగి వాటిని తొలగించారు. భూహక్కుదారులుగా ఉండి కూడా దళితులు 30 ఏళ్లుగారెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. అయినా రెవెన్యూ అధికారులు తారుమారు చేసిన రికార్డులను ఆర్ ఓ ఆర్ చట్టం ప్రకారం వెబ్ ల్యాండ్ లో దళితుల పేర్లు మీద నమోదు చేయాల్సి ఉంది. వన్ బి, అడంగల్ నమోదు చేయకుండా దళితులకు రెవెన్యూ అధికారులు ముప్పు తిప్పలు పెడుతున్నారు. అంతటితో ఆగకుండా ఏకంగా దళితులపైనే కేసులు బనాయిస్తున్నారు.
హక్కుదారులుగా ఉన్న దళితులపై దాడులు చేస్తున్న రౌడీ షీటర్ల పై కేసులు కట్టాల్సిన రెవెన్యూ అధికారులు చేతులెత్తేశారు.

### సివిల్ తగాదాల్లోకి పోలీసుల ప్రవేశం తగునా

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దళితుల భూములను రామిరెడ్డి అనే వ్యక్తులు రెవిన్యూ అధికారులతో కుమ్మక్కై ఫేక్ పట్టాదారు పాసుపుస్తకాలు పొందుతున్నారు. వీటిని ఆసరా చేసుకొని దళితులపై దాడులు చేసి దళితుల భూముల్లోకి చొరబడుతున్నారు. ఏకంగా భౌతిక దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. వీటికి తోడు
సివిల్ తగాదాల్లోకి పోలీసులు ప్రవేశిస్తున్నారు. దీంతో అనేక దళిత కుటుంబాలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రోడ్డున పడ్డాయి. చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన ఉన్నత అధికారులే నిద్ర మత్తు వదలడం లేదు. దళితులు భూ హక్కుదారులుగా ఉండి కూడా వారి భూముల్లోకి ప్రవేశించకుండా అడ్డుపడుతూ రామిరెడ్డి అనే వ్యక్తులకు తొత్తులుగా రెవెన్యూ అధికారులు సైతం వ్యవహరిస్తున్నారు.

### లక్ష్మమ్మ పేరుపై పట్టాదారు పాస్ బుక్ మంజూరు చేయాలి

గుమ్మగట్ట మండలం ఆర్ కొత్తపల్లి గ్రామం, రంగసముద్రం రెవెన్యూ పరిధిలో గల సర్వేనెంబర్ 135/4 లో 3.01 ఎకరాల భూమి హెచ్. వన్నూరప్ప తండ్రి దురగప్ప పేరు మీద గత 30 సంవత్సరాల క్రితం ఇంద్రమ్మ ప్రభుత్వం
దళితులకు భూమి ఇచ్చి డి పట్టా మంజూరు చేసింది. ఇప్పుడు ఆ భూమి దాదాపుగా రూ.60 లక్షల నుంచి రూ. 70 లక్షల దాకా ధర పలుకుతుంది. ఈ భూమిని సాగు చేసుకుంటూ దళిత కుటుంబం మొత్తం జీవనోపాధి పొందుతున్నారు. హెచ్ వన్నూరప్ప 2016 లో చనిపోవడం జరిగింది. అయితే వన్నూరప్ప భార్య లక్ష్మమ్మ పేరుపై పట్టాదారు పాస్ బుక్ లు రెవెన్యూ అధికారులు మంజూరు చేయాల్సి ఉంది. కుటుంబ యజమాని చనిపోవడంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఆ దళిత కుటుంబం ఎన్నో ఇబ్బందులు గురవుతోంది. మరణించిన వన్నూరప్పకు నలుగురు సంతానం 1. రామాంజనేయులు భార్య సాకమ్మ,2. నాగరాజు భార్య రేణుకమ్మ, 3. శివకుమార్ భార్య శివమ్మ, 4. ప్రహల్లాద భార్య అక్కమ్మ అనే వీరి కుటుంబ సభ్యులు ఉన్న మూడు ఎకరాలపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారు. వన్నూరప్ప మరణించిన తరువాత లక్ష్మమ్మ పేరుమీద వెబ్ ల్యాండ్ లో పేరు నమోదు చేసి, వన్ బి, అడంగల్ నమోదు చేయాల్సి ఉండగా.... కేవలం దళితులనే కారణంతో రెవెన్యూ అధికారులు దళితులకు మానసిక క్షోభ మిగిల్చారు. దళితులు ఎన్నో ఏళ్లుగా రెవెన్యూ కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నప్పటికీ కూడా స్పందించిన పాపాన పోలేదు. కాసులకు రామిరెడ్డి అనే




వ్యక్తులకు అమ్ముడుపోయిన రెవెన్యూ అధికారులు పోలీసులను అడ్డం పెట్టుకొని భౌతిక దాడులు చేయిస్తున్నారు. దీంతో ఏకంగా దళితులు 30 ఏళ్లుగా భూ పోరాటం కొనసాగిస్తూనే ఉన్నారు. ఏ ఒక్క తహసిల్దార్ దళితుల పక్షాన నిలబడిన పాపాన పోలేదు. దళితుల సమస్య అధికారులకు పెట్టుబడిగా మారింది.. దీంతో రామిరెడ్డితో కుమ్మకై లక్షల రూపాయలను వెనకేసుకున్నారు. కాసులకు కక్కుర్తి పడిన రెవెన్యూ అధికారులు రామిరెడ్డి అనే వ్యక్తికి అమ్ముడు పోయారు. దీంతో అధికారులు మొత్తం కలిసి దళిత కు కుటుంబానికి అనేక ఇబ్బందులు గురి చేస్తున్నారు. కాగా ఆ భూమిలో బోర్లు వేసుకొని పంట పొలాలు పెట్టుకుని బ్రతుకీడుస్తుంటే...ఇది జీర్ణించుకోలేని రామిరెడ్డి ఆయన కొడుకులు సైతం .. దళితల భూములను కాజేయడానికి కుట్రపన్నారు.

### దళిత కుటుంబాలు 30సంవత్సరాలుగా రోడ్డున పడ్డాయి

హరిజన వన్నూరప్పకు గల భూమి పై స్టేట్ బ్యాంకులో క్రాఫ్ లోన్ పొందడం జరిగింది. అంతేకాక ప్రభుత్వం ప్రతి సంవత్సరం అందజేసే ఇన్పుట్ సబ్సిడీ దళిత కుటుంబాలు పొందుతున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం నుంచి రైతు భరోసా పథకం అందుతోంది. 30 సంవత్సరాలుగా భూమి సాగులో ఉంది. జీవనోపాధి పొందుతున్న దళిత కుటుంబాలకు చెందిన భూములను వెబ్ ల్యాండ్ లో
నమోదు చేయాల్సిన రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వల్ల దళిత కుటుంబాలు రోడ్డును పడ్డాయి.ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు దళితుల భూములను
లక్ష్మమ్మ పేరు మీద వెబ్ ల్యాండ్ లో వన్ బి, అడంగల్ ఆమె పేరు మీద నమోదు చేయాల్సి ఉంది. దళితుల భూములలోకి దళితులు వెళ్లేటట్లు రెవిన్యూ అధికారులు బాధ్యత తీసుకోవాల్సి ఉంది. భూహక్కుదారులుగా ఉన్న దళితులకు పోలీస్ ప్రొటెక్షన్ ఇచ్చి రెవిన్యూ అధికారులు దళితుల పక్షాన నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### దళితుల భూ సమస్యలకు పరిష్కారం చూపుతారా

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రెవిన్యూ సమస్యలు కోకొల్లలు. అందులోనూ రామిరెడ్డి ఆయన కొడుకులు కలిసి దళితుల భూములను దౌర్జన్యంగా లాగేసుకుంటున్నారు. రామిరెడ్డి కుటుంబానికి రెవిన్యూ అధికారులు వంత పాడుతున్నారు. భూ సమస్యలను పరిష్కరించాల్సిన రెవిన్యూ అధికారులే భూ బకాసురులుగా మారుతున్నారు. ఎవరు ఎంత మొత్తంలోఎక్కువ ముడుపులు అందజేస్తే వారికి అప్పనంగా దళితుల భూములను కట్టబెట్టేస్తున్నారు. దీంతో భూములను కోల్పోయి వీధిని పడ్డ కుటుంబాలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనేకం. జిల్లా కలెక్టర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న అనేక మంది దళితుల భూ సమస్యలకు పరిష్కారం చూపుతారా లేదా అన్నది వేచి చూడాల్సిందే.

### పోలీసులతో కుమ్మకై ఏకంగా దళితులపైనే భౌతిక దాడులు

రామిరెడ్డి ఆయన కొడుకులు సుధాకర్ రెడ్డి, మంజునాథరెడ్డి అనే ముగ్గురు వ్యక్తులు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై దొంగ పట్టాదారు పాసుబుక్కులను అన్యాక్రాంతంగా పొందారు. పొందడమే కాక వెబ్ ల్యాండ్ లో ఒక్కో పేర్ల మీద కొంత భూమిని నమోదు చేసుకున్నారు. దీంతో దళితుల భూములను ఆక్రమించి దౌర్జన్యంగా ఆక్రమించుకొని సాగు చేసుకుని బెదిరింపులకు దిగుతూ భౌతిక దాడులు చేస్తున్నారు. 30 సంవత్సరాలుగా సాగులో ఉన్న దళితులు భూములను రామిరెడ్డి కుటుంబ సభ్యులకు రెవిన్యూ అధికారులు కట్టబెట్టడంతో.... రామిరెడ్డి కొడుకులు సుధాకర్ రెడ్డి, మంజునాథరెడ్డి పోలీసులతో కుమ్మకై ఏకంగా దళితులపైనే భౌతిక దాడులు చేస్తూ గ్రామంలో భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. రామిరెడ్డి కుటుంబ సభ్యులపై కేసులు కట్టాల్సిన పోలీసులే వారికి వంతు పాడుతున్నారు. దీంతో భూ హక్కుదారులైన దళితులు భూమిని కోల్పోవడమే కాకుండా... భౌతిక దాడులకు బలవుతున్నారు. చట్టం పోలీసులకు చుట్టంగా మారింది. దీంతో రామిరెడ్డి కుటుంబ సభ్యులకు పోలీసులు వంతు పాడుతూ అక్రమార్జునే దేయంగా పనిచేస్తున్నారు. సివిల్ భూ వివాదాలలోకి వెళ్లకూడదని పోలీసులకు తెలిసినప్పటికీ కూడా చట్టాన్ని అతిక్రమించి సివిల్ డిస్ట్రిబ్యూట్ లోకి పోలీసులు తల దూర్చడం చట్ట విరుద్ధమే కదా...

### భూతగాదాల్లోకి పోలీసులు జోక్యం చేసుకోకూడదు

సివిల్ భూతగాదాల్లోకి పోలీసులు జోక్యం చేసుకోకూడదు. అది తెలిసి కూడా పోలీసులు ఎందుకు సివిల్ భూతగాదాల్లోకి ప్రవేశిస్తున్నారో అర్థం కాని పరిస్థితి గుమ్మగట్టు మండలంలో నెలకొంది. భూ సమస్యలు తలెత్తినప్పుడు వాటిని పరిష్కరించేందుకు సివిల్ కోర్టులు, న్యాయస్థానాలు ఉన్నాయి. న్యాయస్థానాలను కాదని చట్టాన్ని అతిక్రమించి భూ వివాదాల్లోకి పోలీసులు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రవేశించరాదు. అందులోనూ భూ హక్కు దారులుగా ఉన్న దళితుల ఇల్ల దగ్గరికి వెళ్లి పోలీసులు కోర్టు నుంచి ఉత్తర్వులు వచ్చాయి మిమ్మల్ని అరెస్టు చేస్తున్నామంటూ... నోటీసులను దళితుల ఇళ్లకు అంటిస్తూ.. దళితులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.ఎప్పుడు పడితే అప్పుడు దళితుల ఇల్ల దగ్గరికి పోలీసులు వచ్చి బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఏకంగా మహిళలపై దుర్భాషలాడుతూ... పోలీసులు భౌతిక దాడులకు తెగబడుతున్నారు. దళితులు భూ హక్కుదారులుగా ఉన్నప్పటికీ కూడా ... పోలీసుల బెదిరింపులతో...భూమిని కోల్పోవాల్సి పరిస్థితి ఏర్పడింది.

### అంటే దళితులు భూ హక్కుదారులుగా ఉండొద్దా....

దళితుల భూమిపై అగ్రవర్ణాల పెత్తనం ఏంటి. గత 30 ఏళ్ల క్రితం ఇందిరమ్మ ప్రభుత్వంలో పంచి డి పట్టా ఇచ్చిన ప్రభుత్వం పట్టా చెల్లదా ... చెల్లినప్పటికీ కూడా దళితులకు ఆ గ్రామంలో భూమి ఉండొద్దనే దురుద్దేశంతోనే రామిరెడ్డి కుటుంబ సభ్యులు దళితులపై పగ పట్టారనేది వాస్తవం కాదా...ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారులు అగ్రవర్ణాలపై కేసులు కట్టకపోవడం వెనక ఆంతర్యమేమి.
వీటిపై జిల్లా కలెక్టర్ స్పందించి దళితుల భూములకు రామిరెడ్డి కుటుంబ సభ్యులు అడ్డుపడుతున్నారు.
ఆర్ఓఆర్ చట్టం ప్రకారం భూ హక్కు దారులుగా ఉన్న దళితుల భూములు.... దళితులకు చెందాలి. దళితుల పేర్ల మీద వెబ్ ల్యాండ్ లో నమోదు చేయాల్సి ఉన్న రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంపై జిల్లా కలెక్టర్ దృష్టిసారించి... వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుని, దళితులు భూ హక్కుదారులుగా ఉన్న వారి భూములలోకి వెళ్లే విధంగా పోలీస్ ప్రొటెక్షన్ కల్పించాల్సిన అవసరం ఉంది. దీనిపై జిల్లా కలెక్టర్ ఏ విధమైన చర్యలు తీసుకుంటారనేది వేచి చూడాల్సిందే.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



# కార్మిక వర్గం ఐక్య పోరాటాలకు వేదికగా 17 వ రాష్ట్ర మహాసభలు ..

**కార్మిక హక్కులను అనుచడానికి ప్రయత్నిస్తే తిరుగుబాట్లు తథ్యం**

**పరిశ్రమాల్లో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలి**

**సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి హెచ్ నర్సింగ రావు**




**నంద్యాల ఏప్రిల్ 13 (రిపబ్లిక్ న్యూస్):**
దేశంలో, రాష్టంలో కార్మిక హక్కులు హరించుకుపోతున్నాయని వాటి రక్షణకు యావత్తు కార్మిక వర్గాన్ని ఐక్య పోరాటాలకు సిద్ధం చేయడానికి నంద్యాల లో జరుగు సీఐటీయూ 17 వ రాష్ట్ర మహాసభలు వేదిక కానున్నట్లు సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి హెచ్ నర్సింగరావు పేర్కొన్నారు. సీఐటీయూ రాష్ట్ర మహాసభల ఏర్పాట్లు నిర్వహణను పరిశీలించడాని నంద్యాల కు వచ్చిన ఆయన సోమవారం నంద్యాల సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి. ఏసు రత్నం, ఏ. నాగరాజు లతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 17 వ తేదీ నుండి 19 వ తేదీ వరకు నంద్యాల జిల్లా కేంద్రంలోని సీఐటీయూ రాష్ట్ర 17 వ మహాసభలు జరుగనున్నాయన్నారు. ఈ మహాసభల్లో కార్మిక వర్గం పోరాటాలను సమీక్షించి వారి హక్కుల సాధనకై భవిష్యత్ కార్యాచరణ ను ప్రకటించబోతున్నామని అందుకు నంద్యాల జిల్లా వేదిక కానుందన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వం లోని బీజేపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక కార్మిక హక్కులపై దాడులు పెరిగాయాన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులతో కలిసి కార్మిక వర్గం పై తీవ్రమైన దాడిని కొనసాగిస్తున్నాయని నర్సింగరావు ఆరోపించారు. కార్మిక హక్కులను పాలక ప్రభుత్వాలు మొండిగా తిరస్కరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.బ్రిటిష్ కాలం నాటి నుండి పోరాడి సాధించుకున్న చట్టాలను కూడా రద్దు చేసి, లేబర్ కోడ్లను అమలు చేస్తూ, 8 గంటల పని దినాలకు బదులుగా 12 గంటల ను అమలు చేస్తూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చట్టాలు తెస్తుందని ఆయన ఆందోళన చెందారు.కార్మిక హక్కులను అనుచడానికి ప్రయత్నిస్తే తిరుగుబాట్లు తథ్యమని కార్మిక పోరాటాల చరిత్ర తెలిరాజేస్తుందన్నారు.. 15 ఏళ్ల నుండి 50 లక్షల మంది షెడ్యూల్ కార్మికుల కనీస వేతనాల పెంపుదల లేదని, ఆశా, అంగన్వాడీ, మధ్యాహ్నం భోజన కార్మికులు పోరాటాలు చేసిన వారి కనీస వేతనాలు పెంచడానికి పాలకులు నిరాకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న 30 లక్షల మంది కార్మికుల జీవితాలు ప్రశ్నర్ధాకంగా మారిందన్నారు. రూ. 8 వేల కోట్లు నిధులు ఉన్న వీరి సంక్షేమనికి కేటాయించడం లేదని, హమాలీ కార్మికులకు ఎలాంటి గుర్తింపు లేకుండా ప్రభుత్వాలు నిరకరిస్తున్నాయని ఆయన ఆందోళన చెందారు.వీటన్నిటిని వ్యతిరేకంగా ఐక్య పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని నర్సింగరావు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం 10 సంవత్సరాలుగా లాభల్లో నడుస్తున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను మిట్టల్ కంపెనీ కీ కట్టబెట్టడానికి సిద్ధం చేస్తుందని అర్సలాల్ విట్టల్ కంపెనీ కీ సొంత గనులను సమకూర్చి విశాఖ స్టీల్ ప్లాంట్ ను బలహీన పరిచడానికి ప్రయత్నిస్తుందన్నారు. దేశ సంపదను భారీ పరిశ్రమలు, గనులను, సముద్ర తీరాన్ని కార్పొరేట్లకు అప్పగించడం పై కార్మికులంత ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.రాయలసీమ ప్రాంతంలో నూతనగా ఏర్పాటు చేస్తున్న పారిశ్రలలోనూ, సిమెంట్ కంపెనీ లలో, గనులలో స్థానికులకు ఉపాధి అవకాశలు కల్పించకుండా బయటి వ్యక్తులకు ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తున్నారని, ఈ విధానాలకు వ్యతిరేకంగా స్థానికులు పోరాటాలు చేయాలని సీఐటీయూ భావిస్తుందన్నారు. ఈ రంగాల్లో పని చేస్తున్న కార్మికులకు ఈ ఎస్ ఐ, పి ఎఫ్, సంక్షేమ చట్టాలు అమలు చేయాలని సి హెచ్ నర్సింగ రావు డిమాండ్ చేశారు.సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. నాగరాజు మాట్లాడుతూ సీఐటీయూ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని నంద్యాల పట్టణంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయాన్నారు. 17 వ తేదీ నుండి 19 వ తేదీ వరకు నంద్యాల లోని ఎన్ జి ఓ కాలనీ లోని కో – ఆపరేటివ్ ఫంక్షన్ హాల్ లో ప్రతినిధుల సభ జరుగుతుందన్నారు. 17 వ తేదీన ఉదయం 10 గంటకు టెక్క మార్కెట్ యార్డ్ నుండి నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్ వరకు భారీ కార్మిక ప్రదర్శన, అనంతరం అక్కడ బహిరంగ సభ ఉంటుందన్నారు. బహిరంగ సభలో ముఖ్యతిధులుగా మాజీ ఎంపీ సీఐటీయూ అఖిల భారత ప్రధాన కార్యదర్శి ఎరమల కరీం, ఉపాధ్యక్షులు కే. హేమలత, కోశాధికారి సాయిబాబా,రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఉమా మహేశ్వరరావు, సి హెచ్ నర్సింగరావు సీఐటీయూ రాష్ట్ర నాయకత్వం పాల్గొంటుందన్నారు. ఈ సందర్భంగా నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్ లో 200 పబ్లిషర్స్ లక్ష టైటిల్స్ కలిగిన బుక్స్ తో బుక్స్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 15 వ తేదీ నుండి 17 వ తేదీ వరకు శ్రామికోత్సవాల పేరుతో పలురకాల సాంస్కృతిక కార్యక్రమాలు టౌన్ హాల్ లో సాయంత్రం 5 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమం లో ముఖ్యతిధులుగా ప్రముఖ కవి రచయిత గోరేటి వెంకన్న, వందేమాతరం శ్రీనివాస్,ప్రముఖ జానపద గాయకుడు వంగపండి దుశాంత్,మాదల రవి తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు.కార్యక్రమాల్లో జిల్లా ప్రజానీకం, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అయన కోరారు.

# ప్రజలకు జవాబుదారీగా పనిచేయండి

**100% ఫిర్యాదుల పరిష్కారం తప్పనిసరి**

**విధుల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు**

**గ్రామ స్థాయిలోనే సమస్యల పరిష్కారం**

**- సచివాలయ సిబ్బందికి దిశానిర్దేశం**

**సర్ప్రైజ్ ఇన్స్పెక్షన్లు, షోకాజ్ నోటీసులు**

**- పనితీరుపై కఠిన నిఘా**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 13 (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి జవాబుదారీగా పనిచేస్తూ సమస్యలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ముందు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో పరిష్కరించిన కొన్ని గ్రీవెన్సులు మళ్లీ రీఓపెన్ అవుతున్నాయని, అలాంటి కేసులను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని సూచించారు. ఇందుకు సంబంధించి వివిధ శాఖలకు సంబంధించిన 17 మంది అధికారులతో తాను సమీక్షిస్తానని తప్పనిసరిగా సంబంధిత పత్రాలతో హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకత కోసం అధికారుల సమక్షంలోనే ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి, వారి అభిప్రాయాలను నమోదు చేసి సీఎం కార్యాలయానికి నివేదిక పంపుతామని తెలిపారు. ప్రతి వారం జరిగే సమీక్షలకు ముందు 100 శాతం ఫిర్యాదుల పరిష్కారం జరగాలని, లేనిపక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. పీజీఆర్ఎస్ నివేదికలపై ప్రత్యేక దృష్టి పెట్టి సంబంధిత వివరాలను నిర్దేశిత సమయంలో గా సమర్పించాలన్నారు. ఫిర్యాదుదారులకు ఎండార్స్‌మెంట్ ఇవ్వడం లేదా వారి వద్దకు వెళ్లి పరిష్కారం నమోదు చేయడం తప్పనిసరి అని తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమాలకు అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ప్రభుత్వ కార్యక్రమాల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా ఐగాట్ "4-అవర్ లెర్నింగ్" కార్యక్రమాన్ని పూర్తి చేసి వెంటనే సర్టిఫికెట్లు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అధికారుల హాజరు, పనితీరుపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ ఆదేశాల పట్ల నిర్లక్ష్యం సహించబోమని సూచించారు. పనితీరు ఆధారంగా మార్కులు ప్రకటిస్తామని తెలిపారు. అలాగే, కేపీఐల నమోదు, శిక్షణా కార్యక్రమాలు, సర్ప్రైజ్ తనిఖీలు, షోకాజ్ నోటీసుల జారీ వంటి అంశాల్లో కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. సెన్సస్ శిక్షణను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇటీవల బేతంచెర్ల మండలంలోని ఆర్. కృష్ణాపురం గ్రామ సచివాలయాన్ని సందర్శించిన సందర్భంగా ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నట్లు తెలిపారు. కొన్ని శాఖల సిబ్బంది పనితీరుపై అసంతృప్తి వ్యక్తమవుతుండటంపై స్పందిస్తూ, బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి చేయాలని, హాజరు కాని వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్త బురుజు గ్రామ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, జల్ జీవన్ మిషన్ కింద తాగునీటి కనెక్షన్లు, మరుగుదొడ్ల నిర్మాణం, సీసీ రోడ్ల పనులను వేగవంతం పూర్తి చేయాలని సూచించారు. విద్యుత్ సదుపాయాల కల్పనలో జరుగుతున్న ఆలస్యంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, సంబంధిత శాఖలు సమన్వయంతో పని పెంచాలని ఆదేశించారు. ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ డేకు వందల సంఖ్యలో ప్రజలు వస్తున్నందున, క్షేత్రస్థాయిలోనే సమస్యలను పరిష్కరించాలని, సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా, జలధారజలహారతి కార్యక్రమాలపై నిరంతర సమీక్ష ఉంటుందని, కె.సి కాలువ మరియు తెలుగు గంగ పనులను వేగవంతం చేయాలని, అవసరమైతే ఇతర పథకాల కింద కూడా పనులు చేపట్టాలని సూచించారు.

## ఉప్పలపాడు గ్రామానికి ఉదయం వెళ్లి ఉపాధి హామీ పనికి వెళ్లే వాళ్లతో మాట్లాడిన ఎంపీడీవో నాగ అనసూయ







**ఓర్వకల్లు ప్రతినిధి, ఏప్రిల్ 13,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** సోమవారం రోజు ఉదయం ఓర్వకల్లు మండలం ఉప్పలపాడు గ్రామపంచాయతీకి వెళ్లడం జరిగినది, అక్కడ ఉపాధి హామీ కూలీలతో మాట్లాడడం జరిగినది, మార్నింగ్ 6:00 కొచ్చి 10 లోపల పని ముగించుకొని వెళ్ళమని అక్కడ ఉన్నవాళ్ళకి సూచనలు ఇవ్వడం జరిగినది, ఎండ ఎక్కువ ఉంది కాబట్టి త్వరగా పని ముగించుకొని ఇళ్లకు వెళ్లాలని లేబర్ మొబలైజేషన్ చేయడం జరిగింది, అలాగే మాస్టర్ అటెండెన్స్ కూడా చెక్ చేయడం జరిగినది ఉపాధి హామీ కూలీలు మేడం గారు చెప్పిన మాటలకు చాలా సంతోషపడ్డారు ఎండ తీవ్రత ఎక్కువ ఉండడంతో ఆమె మా ఆరోగ్యల పట్ల ఆలోచించి చెప్పడం మాకు చాలా సంతోషకరమైన విషయం అని ఉపాధ్యాయుని కూలీలు తెలపడం జరిగింది

## జడ్ వీరారెడ్డి కాలనీకి మౌలిక వసతులు కల్పించాలని కమిషనర్ కి వినతిపత్రం



**గుత్తి ఏప్రిల్ 13 (రిపబ్లిక్ న్యూస్ )**
గుత్తి పట్టణంలోని కా జడ్ వీరారెడ్డి కాలనీకి విద్యుత్ స్తంభాలు విద్యుత్ దీపాలు మౌలిక సదుపాయాలు కల్పించాలని గుత్తి మున్సిపల్ కార్యాలయం యందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా మండల కార్యదర్శి వి నిర్మల మాట్లాడుతూ గతంలో ఎన్నో సందర్భాల్లో మున్సిపాలిటీ కమిషనర్.తాహసిల్దార్. కలెక్టర్. ఎమ్మెల్యే. అర్జీల రూపంలో ఇచ్చామన్నారు అనంతపురం రోడ్డు నుండి జడ్ వీరారెడ్డి కాలనీ వరకు రావాడానికి ప్రదేశం చెట్లు ముళ్ళపదులు రాత్రి పుట చీకటి ఉండడంతో మహిళలు ఒంటరిగా వచ్చే పరిస్థితి లేదు మహిళలకు రక్షణ లేదని వాపోయారు ఎన్నో సందర్భాల్లో కాలనీవాసులతో పాటు వెళ్లి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నాలు చేసి అధికారులను ప్రభుత్వం కానీ ప్రభుత్వ అధికారులు కానీ సమస్యను పరిష్కరించలేకపోయారు ఇప్పటికైనా అనంతపూర్ రోడ్డు నుంచి వీరారెడ్డి కాలనీ వరకు మెయిన్ సి సి రోడ్డు వేసి విద్యుత్ స్తంభాలు విద్యుత్ దీపాలు వేయాలని డిమాండ్ చేస్తు సమస్యలు పరిష్కరించకపోతే రాబోవు దినాల్లో ఉద్యమాలు పోరాటాలు ఉదృతం చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చందు వన్నూరమ్మ ఊర్మిళ పార్వతి జయమ్మ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# ఆసుపత్రి భద్రత, పారిశుధ్యం, వైద్య సేవల మెరుగుదలపై దృష్టి సారించండి

**హాస్పిటల్ పరిసరాల్లో సీసీటీవీ, ప్రహరీ గోడ ఏర్పాటు చేయండి**

**పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి**

**దాతల సహకారంతో ఆసుపత్రి అభివృద్ధి మౌలిక సదుపాయాల బలోపేతానికి ప్రాధాన్యం**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**





**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 13 (రిపబ్లిక్ న్యూస్):**
ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు, ఆసుపత్రి పరిసరాల్లో భద్రతా, పారిశుధ్య పరిస్థితులను మరింత బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ఛాంబర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పన మెరుగల వైద్య సేవలు అందించేందుకు పరికరాలు సంబంధిత అంశాలపై వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.జిలానీ, డిసిహెచ్ఎస్ డా.ఓ.లలితా, డిఎంహెచ్ఓ డా.వెంకటరమణ, ఏపీఎంఎస్ఐడిసి ఇంజనీర్లు నరసింహారెడ్డి జయరాంరెడ్డి, ఎడి మస్తాన్, డ్రగ్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందజేయాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. హాస్పిటల్‌లో ఉన్న ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు మరియు ఎయిర్ కండీషనర్లను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. సిఎస్ఆర్ నిధుల కింద ఎన్ని పరికరాలను మరమ్మతు చేయించవచ్చో, అలాగే జిల్లా ఖనిజ నిధి డి ఎం ఎఫ్ ద్వారా ఎన్ని రిపేర్ చేయించవచ్చో పరిశీలించాలని జిజిహెచ్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు. ఏసీల వార్షిక నిర్వహణ ఒప్పందం ఏఎంసి విలువ రు.4.5 లక్షలు కాగా, గత ఏడాది సుమారు రు.10 లక్షలు ఖర్చు చేసినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఆసుపత్రి వెనుక భాగంలో ప్రహరీ గోడ నిర్మించి, బలమైన గేటును ఏర్పాటు చేయాలని సూచించారు. అదనంగా భద్రత దృష్ట్యా సీసీటీవీ కెమెరాను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రి ఆవరణలో వీధి కుక్కల సమస్యపై చర్చిస్తూ, వాటిని పట్టుకుని స్టెరిలైజేషన్ చేసి, నిబంధనల ప్రకారం తిరిగి అదే ప్రదేశంలో వదిలివేయాలని తెలిపారు. బయటి వ్యక్తులు ఆసుపత్రిలోకి వచ్చి అనధికారికంగా ఉండడాన్ని సెక్యూరిటీ సిబ్బంది కఠినంగా నిరోధించాలని స్పష్టం చేశారు. వైద్య సేవల పరంగా, మందుల కొనుగోలు ప్రక్రియ సెంట్రల్ ఆఫీస్ అనుమతులతో ఆన్‌లైన్ ద్వారా జరుగుతోందని వివరించారు. నెఫ్రోప్లస్ విభాగంలో వైద్యుల హాజరు సమస్యపై వచ్చే సోమవారం కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. సంబంధిత వైద్యులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. ఇతర మౌలిక సదుపాయాల విషయానికి వస్తే, ప్రహరీ గోడ నిర్మాణానికి సుమారు రూ.10 లక్షలు వ్యయం అవుతుందని అంచనా వేశారు. నిధుల కొరత దృష్ట్యా తాత్కాలికంగా ఇనుప గ్రిల్స్‌కు గ్రీన్ షీట్ ఏర్పాటు చేయాలని సూచించారు. రు. 6.5 లక్షల వ్యయంతో నిర్మాణంలో ఉన్న నీటి సంపు పనులు మరో 10 రోజుల్లో పూర్తవుతాయని, అనంతరం సంబంధిత అధికారులు కలెక్టర్ కు నివేదించారు. ఆసుపత్రి సేవల్లో నిర్లక్ష్యం కనబరిస్తే సంబంధిత విభాగాధిపతులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్ర స్థాయి సేవల నాణ్యతపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తానని తెలిపారు.

## ఇంటి స్థలాలు మంజూరు చేయాలి ఆర్డీవో కు వినతి పత్రం

**గుంతకల్ ఏప్రిల్ 13 (రిపబ్లిక్ న్యూస్ )**
గుంతకల్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ముందు అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా అఖిలభారత రైతు కూలీ సంఘం సభ్యుడు రామాంజనేయులు మాట్లాడుతూ పట్టణానికి రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలకు మూడు సెంట్లు స్థలం ఇవ్వాలని. గుంతకల్ ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోఅఖిల భారత రైతు కూలీ సంఘం గుంతకల్ డివిజన్ జిల్లా కమిటీ సభ్యుడు రామాంజనేయులు జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యుడు ఎర్రి స్వామి మహిళా సంఘం కళావతి మహాలక్ష్మి లక్ష్మి నజీర్ ధనుంజయ మహిళా సంఘం సువర్ణ పద్మావతి అరుణోదయ సాంస్కృతిక సమైక్య సభ్యుడు గంగాధర ఎర్రి స్వామి పాల్గొన్నారు



# నో -హెల్మెట్ ..నో ఎంట్రీ నందగోకుల్






## -జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
ప్రజా పాలనాబి ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా మెదక్ జిల్లాలో ఉన్న 492 గ్రామపంచాయతీలలో గ్రామ సభల ద్వారా అరైవ్‌బి అలైవ్ కార్యక్రమన్ని ఘనంగా నిర్వహించారు.
..నిజం పేట మండలం నందగోకుల్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాలవర్గం ఏకగ్రీవ తీర్మానం మేరకు వినూత్నంగా నో ఎంట్రీ బినో హెల్మెంట్ నందగోకుల్ అనే కార్యక్రమనికి శ్రీకారం చుట్టారు...
ఈ కార్యక్రమనికి మెదక్ కలెక్టర్ ప్రతీమా సింగ్, ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు ముఖ్య అతిధిగా హాజరుయ్యారు..వారికి గ్రామస్తులు పూలు చళ్ళుతు ఘన స్వాగతం పలికారు..అనంతరం హెల్మెంట్ లు పెట్టుకుని ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించరు..
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ
గ్రామ ప్రజల ప్రాణ రక్షణ ధ్యేయంగా నంద గోకుల్ గ్రామస్తులు చేసిన ఆలోచన బాగుందని జిల్లా ప్రజలు అందరు నందగోకుల గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని అన్ని గ్రామ పంచాయతీలలో నో హెల్మెంట్ బినో ఎంట్రీ అనే కార్యక్రమన్ని చెపట్టాలని కలెక్టర్ సూచించారు... ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి క్షేమంగా ఇంటికి తిరిగి రావాలంటే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు.రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి అలవాట్లు ప్రమాదాలకు ప్రధాన కారణాలని తెలిపారు. శిరస్త్రాణం (హెల్మెట్), సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి అని సూచించారు. ప్రతి ఒక్కరూ నిబద్ధతతో ఖచ్చితంగా శిరస్త్రాణం ధరించాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనం నడపకూడదు అని సూచించారు. మెదక్ ఎస్పీ డి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 1,70,000 మంది రోడ్డు ప్రమాదాల ద్వారా మృతి చెందితే.. తెలంగాణలో 7000 మంది మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు.. మెదక్ జిల్లాలో హత్యలు అత్యాచారాలు మెదక్ జిల్లాలో సంవత్సరంలో 30 జరిగితే.. రోడ్డు ప్రమాదాల ద్వారా350 మరణాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశాడు....రోడ్డు భద్రత నియమాలు పాటించకపోవడం మద్యం సేవించి వాహనాలు నడపడం సీటు బెల్టు పెట్టుకోకపోవడం తదితర కారణాలవల్ల చాలామంది మృత్యువాత పడుతూ కుటుంబాలకు దూరమవుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ నందగోకుల గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని హెల్మెట్ ధరిస్తూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు. అనంతరం రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రతిజ్ఞ చేశారు... హెల్మెట్ వాడకం పై ఓ కానిస్టేబుల్ మిమిక్రీ అందర్నీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ తాసిల్దార్ శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి దేవకుమార్ సర్పంచ్ పాతూరు భాను , ఎంపీడీవో రాజిరెడ్డి, సీఐ వెంకటరా రాజా గౌడ్, డీఎస్పీ నరేందర్ గౌడ్, సంబంధిత పోలీసు యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.

## మహీంద్రా కారు షోరూం యాజమాన్యానికి జరిమానా



**ఆందోల్ ఏప్రిల్ 13( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
సంగారెడ్డి మహేంద్ర కారు షోరూం యాజమాన్యనికి 10వేయిలు రూపాయలు జరిమానా విధిస్తూ వినియోగదరుల కోర్ట్ తీర్పు వెల్లడిచారన్ని న్యాయవాదులు లంటు చంద్రశేఖర్, సాయి విక్రాంత్ దేశపాండే గారు తెలిపారు. డాకూరు గ్రామానికి చెందిన పొట్టిగల్ల మోహన్ 2023లో మహీంద్రా స్కోర్పియో కారు కొనుగోలుకై ముందస్తుగా 21,000/- రూపాయలు చెల్లించారు. మిగితా అమౌంట్ కట్టడానికి వెళ్తే, సమయానికి కారు డెలివరి కాకపోగా మీరు ఎలాంటి అడ్వాన్స్ పేమెంట్ చేయలేరాని అన్నారు. దీంతో అవ్వకైనా బాధితుడు, వినియోగదారుల ఫోరమ్ కోర్ట్ లో దావ వేయడం జరిగింది. ఈసందర్భంగా 21,000/- రూపాయలతో పాటు 10,000/- జరిమానా వడ్డీతో సహా బాధితుడికి చెల్లిచాలని కోర్ట్ సంచలన తీర్పు ఇవ్వడం జరిగింది.

## రేగుంట గ్రామంలో బడిబాట కార్యక్రమం







**మల్లాపూర్ ఏప్రిల్ 13 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బడిబాట కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ మండలం రేగుంట గ్రామ మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ ఆధ్వర్యంలో సోమవారం ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న ప్రత్యేక సౌకర్యాలు, విద్యా ప్రమాణాలను సర్పంచ్ లహారితో పాటు ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు వివరించారు. పాఠశాలలో ఆంగ్ల విద్య, కంప్యూటర్ ఆధారిత డిజిటల్ బోధన, ప్రొజెక్టర్ సదుపాయం, ఉచిత పుస్తకాలు, రెండు జతల యూనిఫామ్, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, విశాలమైన క్రీడా ప్రాంగణం, సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులకు ప్రత్యేక విద్యా బోధన, మొదలగు వసతులను ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీట్ల లహరి రాజేష్, ఉపసర్పంచ్ గనవేని నందిని మల్లేష్, పంచాయతీ కార్యదర్శి వినీత, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## చిట్టిరెడ్డిపల్లి లో ప్రారంభమైన గంగ జాతర సంబరాలు



**చౌడేపల్లి ప్రతినిధి ఏప్రిల్ 13 రిపబ్లిక్ న్యూస్**
చౌడేపల్లి పరిధిలోని చిట్టిరెడ్డిపల్లి లో సోమవారం గంగ జాతర సంబరాలు ప్రారంభమయ్యాయి. ఈనెల 13 నుంచి 15 వరకు గ్రామంలో నడివీధి గంగమ్మ జాతరను నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.ఈ మేరకు కుప్పాల రంగస్వామి దంపతుల ఆధ్వర్యంలో వేద పండితుల సమక్షం నందు పలు పూజాధి కార్యక్రమాలు నిర్వహించారు. గణపతి హోమం, శాంతి హోమం గ్రామదేవతలకు విశేష పూజలు అనంతరం మహిళలచే గంగరాజు పై జల పాలాభిషేకాలు నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి మహిళలు కలిశారు తీసుకుని వచ్చి అమ్మవారి చెంత విశేష పూజలు పాల్గొన్నారు. అనంతరం నిర్వాహకులు అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

## 48 గంటల్లో క్షమాపణ చెప్పాలి

### లేదంటే సివిల్, క్రిమినల్ చర్యలు

### : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు




**హైదరాబాద్ ,ఏప్రిల్ 13 రిపబ్లిక్ న్యూస్**
అంగన్వాడీలకు సంబంధించిన మొబైల్ ఫోన్ల కొనుగోళ్ల విషయంలో నిరాధార ఆరోపణలు చేస్తూ తన ప్రతిష్టను దెబ్బతీసేలా బీఆర్ఎస్ పార్టీ వ్యవహరిస్తోందని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించి 48 గంటల్లో తనకు క్షమాపణ చెప్పాలనీ, లేదంటే సివిల్, క్రిమినల్ చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఈ మేరకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సీతక్క సోమవారం లీగల్ నోటీసులు పంపారు. మంత్రి తరపున అడ్వకేట్ నాగులూరి కృష్ణ కుమార్ రిజిస్టర్ పోస్ట్ ద్వారా కేసీఆర్‌కు నోటీసు పంపారు. అంగన్వాడీ మొబైల్ ఫోన్ల కొనుగోలు ప్రక్రియను తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ (టీజీటీఎస్) నిర్వహించిందని నోటీసులో సీతక్క పేర్కొన్నారు. టెండర్ ఎవాల్యుషన్ కమిటీ నిర్ణయాల ప్రకారం కాంట్రాక్ట్ జరిగిందని గుర్తుచేశారు. ఇందులో తన ప్రమేయం ఏమీ లేదని స్పష్టం చేశారు. అయినప్పటికీ తన ప్రతిష్టను దెబ్బతీసేలా కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తం టెండర్ విలువ రూ.44.42 కోట్లేనని గుర్తుచేశారు. అందులో రూ.30 కోట్ల అవినీతి జరిగిందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇది పూర్తిగా ఆధారాలు లేని ఆరోపణ అని కొట్టిపారేశారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఒక్కో మొబైల్‌ను రూ.11,650కే కొనుగోలు చేశామని వివరించారు. ఇతర రాష్ట్రాల కంటే తక్కువ ధరకు టీజీటీఎస్ ద్వారా వాటిని కొనుగోలు చేశామని వివరించారు. బీఆర్ఎస్ తన అధికారిక సోషల్ మీడియా వేదికగా తనపై చేస్తున్న దుష్ప్రచారానికి పార్టీ అధినేతగా కేసీఆరే బాధ్యత వహించాలని సీతక్క డిమాండ్ చేశారు. 48 గంటల్లో ఆయా సోషల్ మీడియాల్లో పోస్టుల ను తొలగించాలని డిమాండ్ చేశారు. లేదంటే కేసీఆరే స్వయంగా క్షమాపణ చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. గతంలో కూడా తనపై ఇలాగే తప్పుడు ఆరోపణలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా కేటీఆర్ ప్రశ్నలకు తాను గట్టిగా సమాధానం చెప్పిన తర్వాతనే తనపై ఇలాంటి దాడి మొదలైందని సీతక్క గుం

## అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

### ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం వేణు




**మల్లాపూర్ ఏప్రిల్ 13 (రిపబ్లిక్ న్యూస్)**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబెద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం వేణు అన్నారు. సోమవారం మల్లాపూర్ మండలంలోని పాతదాంరాజు పల్లి గ్రామంలో స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో అంబెడ్కర్ 135వ జయంతి ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను ప్రతీ ఒక్కరూ అనుసరించాలని, ముఖ్యంగా విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి సమాజ అభివృద్ధి కి తోడ్పడాలని సూచించారు. విద్యార్థులకు అంబేడ్కర్ జీవిత చరిత్ర, భారత రాజ్యాంగం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భవాని, అరుణ్, విద్యార్థులు పాల్గొన్నారు.









# పి ఏ వి గ్రూప్‌లో బోనస్‌ల పండుగ







- పి ఏ వి గ్రూప్ నూతన కార్యాలయ ప్రారంభం పురస్కరించుకొని సిబ్బందికి నగదు బహుమతి తో పురస్కారం
- 11 లక్షల ఇరవై వేల రూపాయలను కానుకగా అందించిన పిఏవి గ్రూప్ చైర్మన్ పబ్బతి వేణుగోపాల్
- పట్టణంలో కరోనా మహమ్మారి సేవల అనంతరం మరోసారి ఉదారత చాటుకున్న పబ్బతి వేణుగోపాల్
- పిఏవి గ్రూప్ సిబ్బంది అహర్నిశలు కష్టపడడంతోనే అభివృద్ధి సాధ్యమైంది- పబ్బతి వేణుగోపాల్
- పీఏ వి గ్రూపు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించేలా కష్టపడతాం -పి ఏ వి గ్రూప్ సిబ్బంది

**నంద్యాల ఏప్రిల్ 13 (రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాల పట్టణంలో కరోనా మహమ్మారి విజృంభన కష్టకాలంలో అందరికన్నా ముందుగా స్పందించి ఎంతోమందికి భోజనాలు పంపిణీ చేసి ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు పి ఫోర్ కమిటీ మెంబర్ పిఏవి గ్రూపు చైర్మన్ పబ్బతి వేణుగోపాల్ పట్టణంలో పలువురికి ఆదర్శంగా నిలిచారు సోమవారం పి ఏ వి గ్రూప్ నూతన కార్యాలయం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని సిబ్బందికి లక్షల రూపాయల బోనస్ లు ఇచ్చి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు తన వద్ద పి ఏ వి గ్రూపులో పనిచేస్తున్న సిబ్బందికి వారి వారి సీనియార్టీలను బట్టి రూ లక్ష రూపాయల ను ఒక్కొక్కరికి బోనస్ గా అందజేశారు 20 మంది ఆఫీస్ సిబ్బందికి పిఏవి గ్రూపు నూతన కార్యాలయంలో సోమవారం రాత్రి 8 గంటలకు జరిగిన కార్యక్రమంలో సిబ్బందికి ఒక్కొక్కరికి శాలువా కప్పి మెమొంటో ,బోనస్ చెక్కు లను ఇచ్చి సత్కరించారు అనంతరం చైర్మన్ పబ్బతి వేణుగోపాల్ మాట్లాడుతూ పి ఏ వి గ్రూప్ అభివృద్ధిలో సిబ్బంది అహర్నిశలు కష్టపడి భాగమయ్యారన్నారు పి ఏవి గ్రూపులో తన వాటాగా వచ్చిన దానిలో కొంత భాగం 11 లక్షల ఇరవై వేల రూపాయలను సీనియార్టీ ప్రకారం లక్ష రూపాయలకు తక్కువ కాకుండా అందరికీ పంపిణీ చేయడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు దినదినాభివృద్ధి చెందుతున్న పిఏవి గ్రూప్ భవిష్యత్తులో కూడా లాభాలలో సిబ్బందికి బోనసులను అందించడం జరుగుతుందని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు పి ఏ వి గ్రూప్ సిబ్బంది మాట్లాడుతూ ఎంతోమంది యజమానులు ఎంత కష్టపడినా జీతంతోనే సరిపెడుతూ ఇంకా పని చేయాలని ఒత్తిడికి గురి చేస్తూ ఉంటారు కానీ పి ఏ వి గ్రూప్ యాజమాన్యం చైర్మన్ పబ్బతి వేణుగోపాల్ ఎప్పుడూ కూడా ఒత్తిడికి గురి చేయరు టార్గెట్ల పేరుతో వేధించడం జరగలేదు అంతేకాకుండా లక్షల రూపాయలను బోనస్ గా ఇచ్చి మమ్మల్ని మరింత కష్టపడేలా ప్రోత్సహిస్తున్నారు. ఇకపై మేమంతా పీఏ వి గ్రూప్ మరిన్ని ఉన్నత శిఖరాలు చేరుకునేలా మరింత కృషి చేస్తామని చైర్మన్ పబ్బతి వేణుగోపాల్ కి ధన్యవాదాలు తెలిపారు

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఆవుల మృతి

### - రైతుకు రూ.1 లక్ష సహాయం

**బాధిత రైతుకు అండగా జిల్లా యంత్రాంగం - కలెక్టర్ చేతుల మీదుగా నష్టపరిహారం**



**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 13 (రిపబ్లిక్ న్యూస్):**
రుద్రవరం మండలం భూమనాయుడుపల్లి గ్రామానికి చెందిన రైతు సుధాకర్ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా రెండు ఆవులను కోల్పోయినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా, సంబంధిత రైతుకు నష్టపరిహారం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ లోపం కారణంగా సుధాకర్ తన జీవనోపాధికి ఆధారమైన రెండు ఆవులను కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. సాధారణంగా వర్షాలు, వరదలు వంటి ప్రకృతి విపత్తుల సందర్భంలోనే ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం వర్తిస్తుందని, ఈ ఘటనలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం నేరుగా సహాయం అందించే అవకాశం లేదని తెలిపారు. అయితే, రైతు ఎదుర్కొన్న కష్టాన్ని పరిగణనలోకి తీసుకుని, పశుసంవర్ధక శాఖ నివేదిక ఆధారంగా జిల్లా యంత్రాంగం తరఫున రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందజేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకుని తిరిగి జీవనోపాధిని సాధించుకోవాలని రైతుకు సూచించారు.

## నారీ శక్తి వందన్ సమ్మేళనం ద్వారా మహిళా సాధికారతకు ప్రోత్సాహం

**ఆదోని వన్ స్టాప్ సెంటర్‌కు 12 మంది సిబ్బందికి నియామక ఉత్తర్వులు : జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 13)**
మహిళా సాధికారతను పెంపొందించడం, అభివృద్ధికి తోడ్పడడం నారీ శక్తి వందన్ సమ్మేళనం ప్రధాన ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు. సోమవారం విజ్ఞాన్ భవన్, ఢిల్లీ నుంచి నిర్వహించిన నారీ శక్తి వందన్ సమ్మేళనంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా మహిళలకు సందేశం అందించారు. ఈ కార్యక్రమాన్ని కర్నూలు కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వికసిత్ భారత్ లక్ష్య సాధనలో మహిళల నాయకత్వాన్ని పెంపొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని చెప్పారు. అన్ని రంగాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అదేవిధంగా, ఆదోని వన్ స్టాప్ సెంటర్‌లో వివిధ ఉద్యోగాలకు ఎంపికైన 12 మంది అభ్యర్థులకు నియామక ఉత్తర్వులను కలెక్టర్ అందజేశారు. మహిళలపై హింసకు గురైన వారికి సమగ్ర సేవలు అందించడంలో ఈ నియామకాలు కీలకమని పేర్కొన్నారు. ఎంపికైన సిబ్బంది బాధిత మహిళలకు వైద్య సేవలు, న్యాయ సహాయం, మానసిక కౌన్సిలింగ్, తాత్కాలిక ఆశ్రయం వంటి సేవలను అందించాలని ఆదేశించారు. వన్ స్టాప్ సెంటర్ లక్ష్యాలను సాధించడంలో సిబ్బంది పాత్ర అత్యంత ముఖ్యమని, విధులను నిబద్ధతతో, కరుణతో, వృత్తి నైపుణ్యంతో నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి విజయ, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద, వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది, సీడీపీవోలు, సూపర్వైజర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పనితీరు ప్రజలకు క్షేత్రస్థాయిలో కనిపించాలి: అధికారులకు చంద్రబాబు కీలక ఆదేశాలు

**ఏప్రిల్ 13 (రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలో పరిపాలనను గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కసరత్తు ముమ్మరం చేశారు. సోమవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ (రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ) కేంద్రం నుంచి వివిధ ప్రభుత్వ శాఖల పనితీరుపై క్షేత్రస్థాయి అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. సంక్షేమ హాస్టళ్ల నిర్వహణ, పట్టణాల్లో మౌలిక వసతులు, మహిళల భద్రత, అన్న క్యాంటీన్ల నిర్వహణతో పాటు పలు కీలక అంశాలపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పనితీరు ప్రజలకు క్షేత్రస్థాయిలో కనిపించాలని, ఫిర్యాదులకు ఆస్కారం లేని పాలన అందించాలని ఆయన స్పష్టం చేశారు.

**పాఠశాలలు తెరిచేనాటికి హాస్టళ్లు సిద్ధం**
జూన్ నెలలో పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు పూర్తిస్థాయి వసతులతో సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. హాస్టళ్లలో టాయిలెట్లు, ఆర్వో ప్లాంట్లు వంటి మౌలిక సదుపాయాలు కచ్చితంగా పనిచేయాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదని స్పష్టం చేశారు. “హాస్టళ్ల వసతుల మెరుగుదలకు ‘సాస్కీ‘ నిధులు కేటాయించాం. నిధులు ఇచ్చినా పనులు జరగకపోతే అది అధికారుల వైఫల్యమే అవుతుంది. వసతులు కల్పించడంతో పాటు, వాటి నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి. ఆహారం, నీటి సరఫరా, పారిశు



ద్ధ్యం విషయంలో ఏమాత్రం తేడా రాకూడదు,“ అని ఆయన హెచ్చరించారు. ఉన్నతాధికారులు తరచూ హాస్టళ్లను తనిఖీ చేయాలని సూచించారు.

**పట్టణాల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి**
నగరాలు, పట్టణాల్లో తాగునీరు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాల విషయంలో ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకూడదని సీఎం స్పష్టం చేశారు. ముఖ్యంగా వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలన్నారు. పైప్‌లైన్లలోకి డ్రైనేజీ నీరు కలవకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, తరచూ నీటి నమూనాలను పరీక్షించాలని ఆదేశించారు.
వీధి దీపాలు నిరంతరం వెలగాలని, చెత్త సేకరణ ఎక్కడా ఆగకూడదని చెప్పారు. ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి, పరిష్కరించే వ్యవస్థను పటిష్టం చేయాలని సూచించారు. “పని పూర్తయ్యాక స్థానికుల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోండి. ప్రభుత్వం వెంటనే స్పందించిందనే భావన ప్రజల్లో కలగాలి. పారిశుద్ధ్య నిర్వహణలో తాడిపత్రి ఆదర్శంగా నిలుస్తోంది. స్థానిక నేతలు చొరవ తీసుకుంటే మంచి ఫలితాలు వస్తాయి“ అని చంద్రబాబు అన్నారు.

**మహిళల భద్రతే ప్రథమ ప్రాధాన్యత**
మహిళలు, చిన్నారుల భద్రతకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. “మహిళల జోలికి రావాలన్నా, అఘాయిత్యం చేయాలనే ఆలోచన రావాలన్నా నేరస్థులు వణికిపోవాలి. తప్పు చేసిన వారిని అరెస్టు చేయడమే కాదు, వారికి కఠిన శిక్షలు పడేలా చూడాలి. మహిళల్లో భయాన్ని పోగొట్టి, తప్పు చేసేవారిలో భయాన్ని పెంచాలి“ అని ఆయన అన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com